Date = 18-8-71 = D.C
303615

SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA & MADRAS

ఆంధ్ర సచిత్ర వారపత్రిక
ప్రతి శుక్రవారం
కొత్త సీరియల్స్‌తో, వ్యంగ్య చిత్రాలతో
రాజా సినీ వార్తలతో వెలువడుతున్నది
ప్రతివారం తప్పక చదువుతున్నారా?

ఆంధ్రపత్రిక

ఆంధ్రపత్రిక
చందా రేటు
దినపత్రికపత్రి—15పై. ఆదివారపుపత్రిక—18పై
(ఆదివారం సంచికతోసహా) పోస్టుద్వారా

	రూ.పై.		రూ.పై.
సంవత్సరం	63—00	3 నెలలు	15—75
6 నెలలు	31—50	నెలకు	5—25

సంపాదకులు, ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

ఉదయం ❋❋❋ విజయవాడ బుధవారం 18-8-1971 Regd. B. No. 506 THE ANDHRA PATRIKA సంపుటి 58 సంచిక 137 6 పుటలు 15 పైసలు

నేటినుండి రాష్ట్రం అంతటా రూపాయికి కిలో బియ్యం అమ్మకం

అవసరమైనచోట్ల చౌక దుకాణాలు ప్రారంభం: సివిల్ సప్లయి మంత్రి ప్రకటన

సబ్సిడీగా కోటి రూపాయల వరకూ ఖర్చు: 10 వేల టన్నుల సజ్జల కొనుగోలుకు నిర్ణయం

"వాకు మూడు సినిమా టిక్కెట్లు అమ్మవలసిందని మినిష్టరుగారు ఉత్తరం ఇచ్చారు, ఇదిగో!"

(ఆంధ్రపత్రిక ప్రతినిధి) హైదరాబాద్, ఆగస్టు 17: నేటినుండి రాష్ట్రంలో అనేక ప్రాంతాలలో ప్రభుత్వం తరఫున అమ్మే అక్కుళ్ళు ముతకబియ్యం కిలోకు ఒక రూపాయి చొప్పున ప్రజలకు సరఫరాతాయని రాష్ట్ర పౌర సరఫరా మంత్రి శ్రీ ఆనెం సంజీవరెడ్డి నేడు రాష్ట్ర శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయం తరువాత ప్రకటించారు.

రూపాయికి కిలోబియ్యం అమ్మించడానికి ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడు నిర్ణయం తీసుకొన్నారని శ్రీ సంజీవరెడ్డి చెప్పారు.

భారత ఆహార సంస్థ బియ్యం కిలో 70 నుండి 80 పైసలకు మార్కెట్‌లో కొనినప్పుడు రూపాయికి కిలో అమ్మడానికి నిర్ణయించడం భావ్యం కాదని అనేకమంది సభ్యులు అభిప్రాయపడ్డారు.

ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి శోక్యం చేసుకుంటూ ఆహార సంస్థ 70 నుండి 80 పైసలకు కిలో చొప్పున కొన్న ఆ బియ్యాన్ని రవాణా చేయడానికి నిల్వ చేయడానికి బియ్యం కొనుగోలుకు పెట్టిన డబ్బుపై రావలసిన వడ్డీకి అయిన ఖర్చులు ప్రభుత్వం పరిశీలించిన తరువాత బియ్యం ధర కిలో రూపాయికి తగ్గించి అమ్మడం సాధ్యంకాదనే విషయం స్పష్టమైనదని అన్నారు.

రూపాయికి కిలో చొప్పున బియ్యం అమ్మినప్పటికి మొత్తంమీద ఒకకోటి రూపాయల వరకు ఆహారసంస్థగాని ప్రభుత్వంగాని సబ్సిడీయిస్తూ చేయవలసి వస్తుందని ముఖ్యమంత్రి తెలియజేశారు.

రూపాయికి కిలో బియ్యం అమ్మడానికి రాష్ట్రంలో అన్నిప్రాంతాలలో చర్యలు తీసుకోవలసిందిగా జిల్లా కలెక్టరులకు ప్రభుత్వం ఆదేశించిందని చౌకధరల దుకాణాలు సహకార సంస్థలు బాగా పని చేస్తుంటే వాటి ద్వారా లేదా పంచాయతీలు బాగా పనిచేస్తుంటే వాటిద్వారా నిర్వహించబడ గలవని శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు.

రాజస్థాన్ నుండి పదివేల టన్నుల సజ్జలను కూడా కొనుగోలు చేయడానికి ప్రభుత్వం నిర్ణయించిందని తరువాత అవసరమైతే మరొక పదివేల టన్నుల సజ్జలను కూడా కొంటామని ముఖ్యమంత్రి చెప్పారు. చౌకధరల దుకాణాల ద్వారా సజ్జలను కూడా అవసరమయిన చోట్ల అమ్మిస్తామని ఆయన అన్నారు.

అంతకు ముందు పౌర సరఫరా మంత్రి శ్రీ ఆనెం సంజీవరెడ్డి రూపాయికి కిలో చొప్పున అక్కుళ్ళు ముతక బియ్యాన్ని అమ్మించడానికి ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి తీసుకున్న నిర్ణయాన్ని సభలో ప్రకటించగానే స్వతంత్రపార్టీ ఉపనాయకుడు శ్రీ బి. రత్నసభాపతి భారత ఆహార సంస్థ మార్కెట్‌లో బియ్యాన్ని కిలో 70 నుండి 80 పైసల రేటుకు కొన్నదని అందువల్ల యిప్పుడు రూపాయికి కిలో చొప్పున బియ్యం అమ్మడం ఉచితం కాదని అన్నారు. బియ్యం ధర తగ్గించి అమ్మడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుందా అని సభ్యుడు అడిగారు.

మంత్రి శ్రీ సంజీవరెడ్డి జోక్యం చేసుకుంటూ ధర తగ్గించి అమ్మడానికి వీలు లేదని సభ్యులు కావాలంటే ఈ విషయాన్ని భారత ఆహార సంస్థ అధికారులతో చర్చించవచ్చునని అన్నారు. సభ్యులు ఎప్పుడుకోరితే అప్పుడు ఆహారసంస్థ అధికారులను చర్చకు పిలుస్తామని మంత్రి చెప్పారు.

శ్రీ నూతాల రామచంద్రారెడ్డి: చౌకధరల దుకాణాలు ప్రతిగ్రామంలో తెరవడానికి ప్రయత్నిస్తారా?

మంత్రి: జిల్లాకలెక్టర్లకు ఈ విషయంలో చర్యలు తీసుకోమని ఆదేశాలు పంపారు. వారు ఎక్కడ అవసరమనుకుంటే అక్కడ పెడతారు.

శ్రీ రామచంద్రారెడ్డి: రాష్ట్రమంతటా చౌకధరల దుకాణాలు అవసరమున్నది.

చిలీ అగ్నిపర్వతం: 250 మంది గల్లంతు

కైపైక్, చిలీ, ఆగస్టు 17— చిలీ దక్షిణ ప్రాంతంలో అగ్నిపర్వతం నుండిలావా బయలుదేరిన ప్రమాదంలో 250 మంది జాడ తెలియడం లేదు. వారిని అన్వేషించడానికి విమానాలద్వారా ప్రయత్నించారు.

నల్లటి పొగలోయ ప్రాంతం దట్టంగా కమ్ముకుంది. అయిదు రోజుల క్రితం ఈ అగ్ని పర్వతం ప్రేలడం ప్రారంభమైంది. అదిఆరోజుకారోజు తీవ్రరూపం ధరిస్తున్నది,

నూరు చదరం కిలోమీటర్లు లావా ప్రవాహంకి గురయింది. పొగ, ఉరుముల వర్షంవల్ల విమానాలద్వారా అన్వేషణ కార్యక్రమం జరుపడం అసాధ్యమైంది.

'నాగార్జున సాగర్' పూర్తికి రు. 236 కోట్లు

అసెంబ్లీలో మంత్రి శ్రీ శీలంసిద్ధారెడ్డి వివరణ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 17: నాగార్జున సాగర్ నిర్మాణంపూర్తి కావటానికి సవరించిన అంచాల ప్రకారం రు. 236 కోట్లు వ్యయమవుతుందని నీటిపారుదల శాఖామంత్రి శ్రీ శీలం సిద్ధారెడ్డి యిదాళ రాష్ట్ర శాసనసభలో చెప్పారు.

నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణంపై యిప్పటి వరకు రు 168 కోట్లు ఖర్చు చేశామని వాల్పై ప్రణాళికలో ప్రాజెక్టు నిర్మాణం కొరకు రు 44.5 కోట్లు కేటాయించామని మంత్రి తెలియ జేశారు.

శ్రీ రావిపాటి సుబ్బారావు, శ్రీ కె. నాగభూషణమూర్తి, శ్రీ కె. రామలింగయ్య ప్రశ్నలకు సమాధానం చెప్పుతూ నాగార్జునసాగర్ కుడికాలువ ద్వారా 1975 వరకు దుర్భిక్ష ప్రాంతానికి నీరు యివ్వబడుతుంది అని మంత్రి చెప్పారు.

నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణం కొరకు ప్రతి సంవత్సరం దాదాపు 10 కోట్ల రూపాయలు కేటాయిస్తున్నారు అని ఆయన ప్రాజెక్టు మొదటి దశ 1975 వరకు పూర్తి అయ్యే స్థితిలో లేదు అని శ్రీ సిద్ధారెడ్డి అన్నారు.

ఈ ప్రాజెక్టు నిర్మాణం నిమిత్తం కేంద్ర ప్రభుత్వ ప్రత్యేక సహాయం రాష్ట్ర ప్రభుత్వం కోరింది అని 1969—70లో మాత్రం కేంద్రం ఒకకోటి రూపాయలు సహాయం యిచ్చింది అని శ్రీ సిద్ధారెడ్డి చెప్పారు.

హార్నాపూర్, విదుకొండ, ప్రాంతాలకు కుడికాలువ ద్వారా యిస్తామని ప్రభుత్వం నిర్ణయించింది. అని అయితే ఇప్పుడు అభించటం మీద యిది ఆధారపడి ఉంటుంది అని మంత్రి అన్నారు.

పెనుగొండ పాలెం డిస్ట్రిబ్యూటరీ దగ్గర ఒక ఆక్విడక్ట్ నిర్మాణం కొరకు టెండర్లు పిలువగా ఎక్కువ రేట్లు రావడం వలన, తిరిగి టెండర్లు పిలువటానికి ప్రభుత్వం నిర్ణయించింది అని మంత్రి చెప్పారు.

నాగార్జునసాగర్ ప్రాజెక్టు క్రింద వీలైనన్ని వెనుకబడిన ప్రాంతాలకు నీరు అందివ్వడమే ఉద్దేశమని మంత్రి వివరించారు.

అంతకు ముందు శ్రీ ఎం. సి. హెచ్. నగయ్య అడిగిన ప్రశ్నకు ప్రశ్నోత్తరాల సమయంలో జవాబు చెప్పుతూ గుంటూరు తాలూకాలోని ప్రతిపాడు ఫిర్కాలోని గొరిజలుగుంటపాలెం, అబ్బినేని గుంటపాలెం గ్రామాలను నాగార్జునసాగర్ కుడికాలువ ఆయకట్టు ప్రాంతం క్రింద చేర్చడానికి ప్రభుత్వం దృష్టిపెట్టిన్నది అని శ్రీ సిద్ధారెడ్డి తెలియ జేశారు. అయితే యీ గ్రామాలు ఆయకట్టు క్రింద పెంటనే చేరడం జరుగుతుందని తాము హామీ యివ్వలేనిమంత్రి అన్నారు.

ఈ రెండు గ్రామాలలోని భూములలో నుంచి సాగు నీరు వస్తున్న కారణంగా వాటిని మొదట కుడికాలువ ఆయకట్టు క్రింద చేర్చవలసి అని శ్రీ సిద్ధారెడ్డి అన్నారు.

దిగువ సీలేరు ప్రాజెక్టుపై ఇంత వరకు 13 కోట్ల రూపాయలు వ్యయం చేయబడిందని, మొదటి యూనిట్ 1974 మార్చి ఆఖరుకు పూర్తి అవుతుందని ఎగ్జిక్యూటివ్ శాఖామంత్రి శ్రీ రావిపాటి సీతారామనాయుడు శ్రీ ఎర్రన్నపాత్రుడు తెలియ జేశారు.

మోసపు మాటలు నమ్మితే రాష్ట్ర భవిష్యత్తుకే దెబ్బ

ముఖ్యమంత్రి హెచ్చరిక: సాగర్ ఎడమకాల్వవద్ద 2 లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలకు శంకుస్థాపన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, ఆగస్టు 17: ఆనాదిగా పేదరికంలో మగ్గిపోతున్న సామాన్య ప్రజలను వెలికి తీసుకు రావడానికి రాష్ట్ర ప్రభుత్వం అనేకమైన అభ్యుదయ కార్యక్రమాలు చేపడుతున్న ప్రస్తుత తరుణంలో పెడదారిని పట్టించే మోసకారి మాటలను విశ్వసించి ఆదోళ్లాదేశాలకు లోనై, ఉన్న శక్తిని క్షీణింప చేసుకున్నందు వలన యిప్పటికే అభివృద్ధి కుంటుపడిన ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు మరింత అంధకార బంధురమవుతుందని గుర్తించమని ముఖ్యమంత్రి శ్రీ కాసుబ్రహ్మానందరెడ్డి హెచ్చరించారు.

నల్గొండ జిల్లాలో నాగార్జునసాగర్ డాం నుంచి పదకొండు మైళ్ల దూరంలో ఉన్న హాలియా, అక్కడ నుంచి హైదరాబాద్ మార్గంలో ముప్పయ్ మైళ్ల దూరంలో ఉన్న కురువల్లి గ్రామాలలో నిన్న రాత్రి రెండు బహిరంగ సభల్లో ప్రసంగిస్తూ, తెలంగాణా ఉద్యమం వలన రాష్ట్రానికి జరిగిన కష్టనష్టాలను గురించి ఆయన ప్రస్తావించారు.

దీనివలన ఎవరైనా ముగ్గురు-నలుగురికి లాభం వస్తుందేమో నాకు తెలియదు. కానీ ఎవరికో మంత్రి పదవి వచ్చినందు వలన మీకు ఒరిగేదేమీలేదు. దేశ అభివృద్ధిలో వారు కూడా భాగస్వాములుకాలేనంత వరకు మంత్రి అయినా ముఖ్యమంత్రి అయినా లాభంలేదు. అని శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు. బూజుపట్టిన పాత పనస్తత్వాలు మారేంతవరకు సమాజానికి మోక్షంలేదన్నారు.

తెలంగాణా ప్రాంతంలో నిజానా అభివృద్ధి జరిగితే అది గత ఆరేడు సంవత్సరాలలోనే జరిగింది. అది తెలుసుకోకుండా, తెలిసినా తెలియనట్లు, నటిస్తూ, కేకలు రంకెలు వేసినందువలన లాభంలేదు.

రంకెలు వేసే ఆబోతు సంగతి మీకు తెలుసు. ఏ ప్రాంతం వారి పరిస్థితి అయినా సరే అభివృద్ధి చెయ్యాలంటే నిజాయితీ, నిష్కల్మష హృదయం అవసరం. అసలు మీరు (ప్రజలు) ఎప్పుడు కళ్లు తెరుస్తారో, ఆలోచన రీతిలో మార్పు తెచ్చుకుని, అవగాహన శక్తిని, మంచి చెడులలో ఉండే వ్యత్యాసాన్ని గుర్తించ గలిగే విచక్షణాజ్ఞానాన్ని పెంపొందించుకుంటారో అప్పుడు మీకు బ్రహ్మ కూడా అడ్డురాడు. అది తెలుసుకోలేక, పైకంలో కేకలు వాస్తవాలుగా అనుకున్నప్పుడు మీకు, ఈ సమాజానికి భవిష్యత్తు లేదు. అని కూడా ముఖ్యమంత్రి చెప్పారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డి అంతకు ముందు నాగార్జునసాగర్ ఎడమ కాల్వ కుడివైపున డాం నుంచి ఆరవమైలురాయి దగ్గర 620 వేల రూపాయల ఖర్చుతో పది హెడ్ వెమ్లలురాయి వద్ద 4800 ఎకరాలు సాగులోకి తేవడానికి 1830 వేల రూపాయల ఖర్చుతోను అమలు కానున్న రెండు ఎత్తిపోత నీటి పథకాలకు పునాదిరాళ్లు వేశారు. ఈ శంకుస్థాపనోత్సవాలను చుట్టుపట్ల గ్రామాల నుంచి వచ్చిన అనేక మంది పురుషులు స్త్రీలు పిల్లలు చూచారు. ముఖ్యమంత్రి నీటిపారుదల శాఖామంత్రి శ్రీ శీలం సిద్ధారెడ్డి చిన్న నీటి వనరుల శాఖామంత్రి శ్రీ వి. పురుషోత్తమరెడ్డి కూడా వచ్చారు.

మొదటి పథకం వలన అల్లూల్, కొత్తపల్లి, శ్రీరాంపల్లి, తిరుమలగిరి గ్రామాలకు రెండవ పథకం వలన శ్రీబ్రహ్మంపేట, పాలెం, చింతగూడెం, శ్రీనాథపురం, ఊరుకూరు, సిడమామూరు, సుప్పురం గ్రామాలకు నీటి సౌకర్యం సాకారమవుతుంది.

హాలియా గ్రామంలో దాదాపు అయిదు వేల మంది ప్రజలు హాజరైన బహిరంగ సభకు నీటిపారుదల శాఖామంత్రి శ్రీ సిద్ధారెడ్డి అధ్యక్షత వహిస్తూ, తెలంగాణా ప్రాంతంలో చురుకుగా అభివృద్ధి జరుగుతున్న సమయంలో అందుకు అవరోధాలు కలిగించిన తెలంగాణా ఉద్యమ నాయకులను నిశితంగా విమర్శించారు.

దేశ చరిత్రలో నాగార్జునసాగర్ ప్రాజెక్టు నిర్మాణంలో ఒకవొక్క అధ్యాయం మీదట్లేదని, నీటిపారుదల ప్రాజెక్టులలో యిది పెద్ద ప్రాజెక్టు కావడమేగాక ఈ ప్రాజెక్టు క్రింద చేపట్టిన ఎత్తిపోత నీటిపారుదల కార్యక్రమం కూడా బృహత్తరమైనదని, యిందు ఎడమ ప్రధానంగా ఎడమ కాలవ పొడవునా దెబ్బలు వేల ఎకరాలు సాగులోకి వస్తుందని, ఏటవాలుగా ఉండె, నీళ్లు ఎక్కకుండా, స్రవలు కుమవుగుండా లిండికి నోచుకోలేకుండా ఎన్ని భూములు ఈ ఎత్తిపోత పథకాల వలన సస్యశ్యామలంగా నీరు అందే అవకాశం ఏర్పడబోతున్నదని శ్రీ సిద్ధారెడ్డి చెప్పారు.

ఇదివరకటి 33 పథకాలు ఎడమ కాలవ

(మిగతా 2వ పేజీలో)

గుండె మార్పిడి జరిగిన ఆఫ్రికావాసి మృతి

కేప్‌టౌన్, ఆగస్టు 17: ఆఫ్రికాన్స్ హార్‌బర్గ్ (జడ్జిబ్రాఫికా)లో గుండెమటర్పిడి జరిగిన తొలి వ్యక్తి నేడు గ్రోటిపార్ అనుపత్తిలో మరణించాడు. ఆపరేషన్ జరిగిన 23 రోజులకు ఆయన మరణం సంభవించింది. గుండె మార్పిడి జరిగిన రోగులలో హెచ్చు కాలం జీవించింది ఈయనే!

రాష్ట్రంలో దుర్భిక్ష నివారణ కృషి: కేంద్రంచే రు. 2 కోట్లు మంజూరు

న్యూఢిల్లీ, ఆగస్టు 17: ఆంధ్రప్రదేశ్‌లో దుర్భిక్ష నివారణ కార్యక్రమాలకుగాను సహాయంగా తొలిమొత్తంగా కేంద్రప్రభుత్వం నేడు రెండు కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వానికి మంజూరు చేసింది.

ఆంధ్రప్రదేశ్‌లోని దుర్భిక్ష పరిస్థితులు పరిశీలించడానికి కేంద్ర నిపుణుల సంఘం నియామకం జరుగుతున్నది. వారు వచ్చే కన్నా వారాలలో పర్యటనకు బయలుదేరుతారు. వారు పరిశీలన అనంతరం రాష్ట్ర ప్రభుత్వానికి అవసరం కాగల ఆర్థిక సహాయాన్ని తమ నివేదికద్వారా కేంద్రానికి సూచిస్తారు.

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి గురువారం ఢిల్లీకు వచ్చి ప్రధాని శ్రీమతి యందిరా గాంధీ, రక్షణ మంత్రి శ్రీ జగజీవన్ రామ్, ఆర్థిక మంత్రి శ్రీ చవాన్, రవాణా మంత్రి శ్రీ రాజ్‌నారాయణ్ మొదలైన కేంద్ర మంత్రులతో సమావేశమై రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులను వివరించి, సహాయం అర్థించారు. వెంటనే కనీసం మూడుకోట్లు మంజూరు చేయాలని కూడా కోరారు.

ప్రధాని సమక్షంలో, శ్రీ బ్రహ్మానందరెడ్డి జయపూర్‌లో పుష్ప ఆర్థిక మంత్రి శ్రీ చవాన్‌తో ఇంటర్వ్యూలో పాల్గొని, తక్షణ ఆర్థిక సహాయాన్ని కోరారు.

రెవిన్యూ మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి ఈ నెల 19న ఇక్కడకు వస్తున్నారు. రాష్ట్రంలో దుర్భిక్షపరిస్థితిని గురించి వివరాలతో కూడిన నివేదికను కేంద్రానికి సమర్పించి, తక్షణమే ఆర్థిక సహాయాన్ని అయిన కూడా కోరాలని తాత్కాలికమే.

తుర్కి బర్లాండుకు అజ్ఞాత తిరుగుబాటు బెదిరింపు

బెల్‌గ్రేడ్, ఉత్తర బర్లాండు, ఆగస్టు 17 (యు.పి.ఐ.): బర్లాండు ఆర్మీ రివల్టిక్ స్క్వాడ్, ఉత్తర బర్లాండులో అజ్ఞాత తిరుగుబాటు ప్రభుత్వాన్ని పడగొట్టనట్లు ప్రకటించింది.



సెనేటర్ ఎడ్వర్డ్ కెనెడీ గత శనివారం న్యూఢిల్లీలో పార్లమెంటు భవనంలో పార్లమెంటు సభ్యుల నుద్దేశించి ప్రసంగించారు.

అప్పర్‌డివిజన్ గుమాస్తాలుగా రెవిన్యూ ఇనస్పెక్టర్ల ప్రమోషను

ప్రతి ఏ లూకాకు డిప్యూటీ తహసిల్దార్లు: రెవిన్యూ బోర్డు సభ్యుని వెల్లడి

(స్వకీయ విలేఖరి)

బందరు, ఆగస్టు 17: రెవిన్యూ బోర్డు వారి యిటీవలి నిర్ణయానుసారం రెవిన్యూ యిన్‌స్పెక్టర్లలో 50 శాతం మందిని అప్పర్ డివిజను గుమాస్తాలుగా ప్రమోట్ చేస్తారని ఆంధ్రప్రదేశ్ రెవిన్యూ బోర్డు మొదటి సభ్యుడు శ్రీ ఎస్. భగవాన్‌దాస్ యిక్కడ పేర్కొన్నారు.

కలెక్టర్లు సమీపకాలంతరం ప్రతి తాలూకాకు ఒక డిప్యూటీ తహసిల్దార్ ఉండాలని నిర్ణయించడం జరిగిందన్నారు.

రెవిన్యూ శాఖలో అప్పుడప్పుడు జరిపే కార్యకలాపాల సమీక్షలు పెండింగులను ఎత్తివేసే ప్రతిపాదన గమనార్హం. నియామకపు జాబితాలు తయారు చేస్తారు.

రెవిన్యూ రిక్రియేషన్ క్లబ్‌కు, అతిథి గృహానికి అయిన నేడు ప్రారంభోత్సవం జరిపారు.

రెవిన్యూ సంక్షేమ నిధి ఏర్పాటు విషయం ప్రస్తావిస్తూ అది చాల సంతోషించదన్నారు.

కార్యాలయపు పని గంటలు అయిన తరువాత సాయంత్రం ఏ గుమాస్తా పనిచేయరాదని మనోరంజక కార్యక్రమంలో పాల్గొనాలన్నారు.

జిల్లా కలెక్టరు శ్రీ సి. ఎస్. శాస్త్రి అధ్యక్షత వహించారు. రెవిన్యూ సిబ్బందిలో ప్రమోషన్‌కు ఎక్కువ అవకాశాలు కలుగచేయాలని ఆయన కోరారు. ప్రత్యేకించి దిగువస్థాయిలో వారికి ఈ అవకాశాలు బాగా ఉండాలన్నారు.

అవసరమైన రెవిన్యూ సిబ్బందికి ఎక్సుగ్రేషియా చెల్లింపుకోసం రు. 55000 లతో రెవిన్యూ సంక్షేమ నిధి ఏర్పాటయింది.

జిల్లా రెవిన్యూ అధికారి శ్రీ కుమార స్వామిరెడ్డి కూడా ప్రసంగించారు.

రెవిన్యూ సంక్షేమ నిధి పథకం రాష్ట్రంలోనే మొట్టమొదటిదని తూర్పు కృష్ణా జిల్లా ఎన్. జి. వో.ల సంఘం కార్యదర్శి శ్రీ జి.వి జి.వి. కృష్ణంరాజు చెప్పారు.

క్లబ్ అధ్యక్షులు ఆర్.డి.వో. శ్రీ ఎ. జి. శ్రీనివాసమూర్తి నిదేశిక చదివారు. కార్యదర్శి శ్రీ పెద్దిరాజులు వందన సమర్పణ చేశారు.

శ్రీ ప్రకాశం శతజయంత్యుత్సవం

రాష్ట్ర ప్రభుత్వంచే నిర్వాహక సంఘం ఏర్పాటు

హైదరాబాద్, ఆగస్టు 17: స్వర్గీయ శ్రీటంగుటూరి ప్రకాశం పంతులు శతజయంత్యుత్సవాల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి శ్రీ కాసుబ్రహ్మానందరెడ్డి అధ్యక్షతన 20 మంది సభ్యులగల ఒక సంఘాన్ని ఏర్పాటు చేసింది.

స్వాతంత్ర్య సమరంలోను ఆంధ్రప్రదేశ్‌లో వివిధ పదవులలోను శ్రీ ప్రకాశంపంతులు అమూల్యమైన సేవ చేశారు.

శతజయంత్యుత్సవాలను జరుపడానికి ప్రభుత్వం లక్షరూపాయలు మంజూరు చేసింది. ఈ ఉత్సవాలు ఈ నెల 23 నుంచి 1972 ఆగస్టు 22వ తేదీవరకు జరుగుతాయి.

శతజయంత్యుత్సవ కమిటీలో యీ క్రింది సభ్యులు వున్నారు.

శ్రీయుతులు పి. వి. నరసింహారావు (విద్యామంత్రి), అక్కిరాజు రామదేవరావు (సమాచార, పౌరసంబంధాలశాఖ మంత్రి), ఎస్. ఆర్. రామమూర్తి (విద్యాశాఖ కార్యదర్శి), పి. రామచంద్రరావు (సమాచార, పౌర సంబంధాలశాఖ డైరెక్టర్—కన్వీనర్), ఎస్. అనంతశయనం అయ్యంగార్, గొట్టిపాటి బ్రహ్మయ్య, పి.వి. రాజమన్నార్, తన్నీటి విశ్వనాథం, శ్రీమతి దుర్గాబాయ్, కొవ్వెడి లింగరాజు, వెన్నలకంటి రాఘవయ్య, వావిలాలగోపాలకృష్ణయ్య, డాక్టర్ ఎ. బి. నాగేశ్వరరావు, డాక్టర్. టి. వి. ఎస్. చలపతిరావు, గౌతులచ్చన్న, సాధు సుబ్రహ్మణ్యం, ఒ. పుల్లారెడ్డి, ఎ. శేషమాధవరావు, కోదాటినారాయణరావు, ఎస్. వి. ఎల్. నరసింహారావు, స్వామి రామానందతీర్థ, పప్పూరు రామాచార్యులు, ఎస్. శంభుప్రసాద్, కడప కోటిరెడ్డి, నీలంరాజు వెంకటశేషయ్య, ధారా గోపాలశాస్త్రి, మందుముల నరసింగరావు.

—:o:—

ఎడ్వర్డ్ కెనెడీ తిరుగు ప్రయాణం

న్యూఢిల్లీ, ఆగస్టు 17: అమెరికన్ సెనెట్ శరణార్థుల వ్యవహారాల ఉప సంఘం అధ్యక్షుడు సెనెటర్ ఎడ్వర్డ్ కెనెడీ ఆరు రోజుల పాటు పశ్చిమబెంగాల్ త్రిపురలలోని తూర్పు బెంగాల్ శరణార్థుల శిబిరాలను సందర్శించిన అనంతరం నేడు న్యూఢిల్లీ నుంచి స్వదేశానికి బయలుదేరి వెళ్ళారు.

ప్రాంతీయ సంకుచితత్వాలు కొనసాగనిస్తే దేశ విచ్ఛిత్తితప్పదు

బొంబాయి సభలో రాష్ట్రపతి హెచ్చరిక

బొంబాయి, ఆగస్టు 17: ప్రస్తుతం దేశంలో తలఎత్తిన ఉన్న ప్రాంతీయతత్వాన్ని యిదే విధంగా కొనసాగనిస్తే, ప్రతి గ్రామంలోను, ప్రతి వీధిలోను రివల్టిక్‌లు ఏర్పడతవని, రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి నేడు హెచ్చరించారు.

ఈ నాడు అత్యంత అవసరంగా సాధించవలసిన అవసరం ఉన్న విషయం, జాతీయ సమగ్రత, అని, సమైక్యత, సంస్కృతి సంఘం వారు ఏర్పరచిన ఒక సభలో మాట్లాడుతూ రాష్ట్రపతి ఉద్బోధించారు.

ప్రస్తుతం దేశం అత్యంత కష్టసంకటస్థితులలో ఉన్నది. బంగ్లాదేశ్‌నుంచి దాదాపు 80 లక్షల నుంచి శరణార్థులు వెల్లువగా రావటం వలన యీ క్లిష్ట పరిస్థితులు సంభవించినై.

అంటున్నే ఈ మానవ కారుణ్య సంబంధమైన సమస్యలు ఎదుర్కొనే నిమిత్తం దృష్ట్యాగాను పనిష్ట్యాగాను సహాయ పడవలసిందని ప్రజలకు రాష్ట్రపతి ఉద్బోధించారు.

అదియాకు భారత రాయబారిగా నియమితులైన, యీ సమైక్యత సంస్కృతి సంఘం అధ్యక్షులు శ్రీ హామీ జి. హెచ్. తల్వార్‌ఖాన్, శ్రీ గిరికి స్వాగతం పలికారు.

బంగ్లాదేశ్ సహాయ నిధికి, రు 5 వేలు పద్దుకు సభవారు ఆమోదం తెలిపారు. విరాళం కూడా ఆయన ప్రకటించారు.

విద్యాశాఖ పద్దు: అసెంబ్లీ ఆమోదం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 17: తెలుగులో విద్యాబోధన పొందినవారికి ప్రభుత్వం విద్యాశాఖలో నుండుగా ఉద్యోగాలు ఇస్తుందని, మూడేళ్ళ అనంతరం అధ్యాపక స్థానాలకు ఆంగ్లంలో శిక్షణ పొందినవారికన్నా, తెలుగులో శిక్షణ పొందిన వారికే చాలా ఎక్కువ ప్రాబల్యం రావచ్చని విద్యామంత్రి శ్రీ పి.వి. నరసింహారావు శాసన సభలో విద్యా పద్దుపై రెండు రోజుల చర్చకు ఈ రాత్రి సమాధానమిస్తూ తెలియ జేశారు.

మంత్రి సమాధానం తర్వాత విద్యాశాఖ పద్దుకు సభవారు ఆమోదం తెలిపారు.



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

టెండరు నోటిఫికేషన్

గుర్తింపబడిన ప్రైవేట్ లారీ యజమానులద్వారా పాలు రవాణా చేయుటకై టెండరు నోటీసు

తేది 1—9—1971నుండి లేక ఆతర్వాత గుణ్ణుమెంటు డయరీకి మిల్కు కలెక్షన్ సెంటర్ల నుండి చేరవేయవలసిన పాలు రవాణా చేయుటకు మరియు యీ పట్టణమునందు పంపిణీ పాలు పంపి పెట్టడము యీ రెండు పనులను ప్రైవేట్ ట్రాన్స్‌పోర్ట్ ఏజెన్సీకి ఒప్పగించు, దపాకు ప్రయాణం చేసిన. కిలో మీటర్ల ప్రకారము లెక్క కట్టి అప్పగింపబడెనని ప్రతిపాదింపబడినది.

ఏజెన్సీలు దాఖలు చేసికొను టెండరు ఫారం ప్రతిదినము (ఉదయము మరియు సాయంత్రము) యీ క్రింద తెలుపబడిన కేంద్రముల నుండి పాలు సేకరించి, ఫ్లోరు మిల్కు మిల్కు సప్లయి స్కీము, నెల్లూరు నకు రవాణా చేయుట మరియు యీ పాలను నెల్లూరు డయరీ నుండి యీక్రింద పేర్కొనిన ప్రదేశములు నెల్లూరు టవును నందలి పాల బూతులకు, మరియు హాస్పిటల్సు హాస్టళ్లలకు సప్లయి చేయుటకై చెల్లింపబడ వలసిన రేటు కోట్ చేయవలెను. ఈక్రింద పేర్కొనిన కేంద్రముల నుండి—టవును నందలి బూతులకు, హాస్పిటల్సుకు, హాస్టళ్లకు ప్రతిదినము ఉదయం, సాయంత్రం రెండు పూటలు పాలు పంపకమునకై తిరుగ వలసిన దూరము గాక, సుమారుగా పాలు సేకరించు కేంద్రముల నుండి నెల్లూరునకు ప్రతిదినము 185 కిలోమీటర్ల దూరము ప్రయాణము చేయవలసి యుండును. పనిస్థితుల దృష్టిని యీ దూరము తగ్గ వచ్చును. కేవలం హెచ్చు కావచ్చును.

ఇందుకొరకై గుర్తింపబడిన ప్రైవేట్ లారీ యజమానుల నుండియు, మరియు లారీ బ్రోకర్ల నుండియు పాలు రవాణా పద్ధతియు పంపకము వగైరా పనులుచేయుటకై సీలు వేసిన టెండర్లు తేది 6—9—71 సా. 5 గంటల వరకు దాఖలు చేయగోరవలెను. టెండర్లు తేది6—9—71 సా. 5—30 గంటలకు టెండరర్లు లేక అంగీకారపొందిన యజంట్ల సమక్ష తెరవబడును.

ఈ టెండర్లు నిర్ణీత ఫారములో తయారు చేయబడవలెను. అనగా మేనేజరు పంతకము గలిగి వుండవలెను. వీటిని మేనేజరు, మిల్క్ సప్లయి స్కీము, నెల్లూరు వారి ఆఫీసు నుండి సెట్టు ఒకటికి రు. 5—15 మాత్రము చెల్లించి పొందవచ్చును. టెండర్లతో సెక్యూరిటీ మరియు ఇన్‌కంటాక్సు క్లియరెన్సుల జతపర్చవలెను. పై కంట్రాక్టుకు సంబంధించిన తాత్కాలిక షరతులు మరియు నిబంధనలు పొందగోరువారు మని దినములలో యేనాడైనా యీ ఆఫీసు నుండి పొందవచ్చును.

టెండరు స్పెసిఫికేషన్ మరియు నిబంధనలకై చెల్లించిన సొమ్ము, యే స్థితిలో కూడా తిరుగు జమరాదు. టెండర్లతో, సదరు మనీ డిపాజిట్టు క్రింద రు. 1000 రూపాయలు మేనేజరు, ఇన్‌సెన్సివ్ మిల్క్ సప్లయి స్కీము, నెల్లూరు వారి ఆఫీసునందు చెల్లించి పొందిన రశీదును జతపర్చవలెను.

ఏ కారణములను తెలుపకుండగనే, దాఖలైన యే టెండరును గాని లేక అన్ని టెండర్లను గాని నిరాకరించు హక్కును రిజర్వు చేసికొనియున్నారు.

పాల సేకరణ కేంద్రములు

(I) సంగం మార్గంలోని కేంద్రములు.

1. సంగం 2. సిద్ధిపురం 3. దువ్వూరు 4. మల్లవరం 5. మినగల్లు 6. అన్నారెడ్డి పాలెం 7. బుచ్చిరెడ్డిపాలెం 8. రేబాల 9. పెమల్లి 10. దామరమడుగు & 11. కోవూరు.

(II) టవునునందు పాల సేకరణ కేంద్రములు. మిల్కు బూతులు, హాస్టల్స్, హాస్పిటల్సు & టవును హద్దులలోని ప్రభుత్వ సంస్థలన్నింటికి.

మేనేజర్,
మిల్క్ సప్లయి స్కీము, నెల్లూరు.

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము

చిల్ టెండరు నోటీసు

యీ క్రింద తెలుపబడిన పనికి సీలుచేసిన టెండర్లు, మొదటి తరగతిలో మరియు 2వ తరగతిలో రిజిస్టరైన కాంట్రాక్టర్ల వద్దనుండి పేరుపొందిన ఫారములో నుండియు మరియు చీఫ్ ఇంజనీరు వారి ఆనుమతి పొందిన వారివద్దనుండియు, కాకినాడ రహదారి భవనములశాఖ సూపరింటెండింగు ఇంజనీరు వారుచే 14—9—71 తేదీ మధ్యాహ్నం 3 గం. వరకు తీసుకొనబడును. మరియు అదేరోజు మధ్యాహ్నం 3—30 గం.లకు టెండర్లు తెరువబడును.

పత్రిక నెం.	పని పేరు.	ధరావతు సొమ్ము రూ.	ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (ఆర్ & బి)	షెడ్యూలు ఖరీదు రూ.	టెండరు ఫారం అమ్మే తేదీ	టెండరు తెరువు తేదీ
1.	మద్రాసు కలకత్తా రోడ్డులో కి. మీ. 164.50 నుండి 194.50 (విజయవాడ విశాఖపట్టణము రోడ్డు) (పైలు 370/0 నుండి 388/0) లో కి. మీ. 176.00 నుండి 188.00 (పై. 371/1 నుండి 384/6) మినహాయించి వెడల్పు చేయుట (రెండవ పర్యాయము పిలుచుట)	19,500	రాజమండ్రి	52 నవి	పేల్బుటాక్సుతో 12 నెలలు	

టెండరు ఫారములకొరకు ధరఖాస్తులు సూపరింటెండింగు ఇంజనీరు పి.డబ్ల్యు.డి. (ఆర్ & బి) కాకినాడ వారికి, టెండరు ఫారములు ఖరీదు "III Other Remittances" లో ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (ఆర్&బి) విశాఖపట్టణము వారి బాతాకు చెల్లించిన చలానాతో జతపరచి రిజిస్ట్రేషన్ ఆర్డరు నమూనాలోనూ 31—8—71 సా॥ 5—00 లోపున పంపవలయును.

టెండరు ఫారములు 3—9—71 నుండి 8—9—71 వరకు పై సూపరింటెండింగు ఇంజనీరు వారి కార్యాలయములో యివ్వబడును. టెండరు ఫారములు ఖరీదు ఎట్టి పరిస్థితులలోను వాపసు యివ్వబడదు.

ఏ ఒక్క టెండరు లేక అన్ని టెండర్లు తిరస్కరించుటకు సూపరింటెండింగు ఇంజనీరువారు అధికారము కలిగియున్నారు.

వయ్యద్ కాద్రా మొహియుద్దీన్,
సూపరింటెండింగు ఇంజనీరు (ఆర్ & బి) కాకినాడ.

ట్రాయినింగ్

టెలిఫోన్, టెలిగ్రాఫ్సులకును, క్లర్కులకు ఆపరేటర్ ఉద్యోగులకు శిక్షణ ఇవ్వబడును. ఇంకా వివరములకు వ్రాయండి. స్కాలర్‌షిప్పులతో C. I. & T. T. College Recognised 9thLine Arundalpet GUNTUR-2

వేలం అమ్మకములు

కంట్రోలర్ ఆఫ్ స్టోర్సు, దక్షిణరైల్వే మద్రాసు—23 వారి నిలయాల ప్రకారము జనరల్ స్టోర్సు డిపో, పడవన్ రైల్వే, పెరంబూరు వారు తేది 23—8—71 ఉ. 9.30 గంటలకున్ను, మెకానికల్ స్టోర్సుడిపో, గోల్డన్ రాకనందు తేది 25—8—71 ఉ. 9 గంటలకున్ను పనికిరాని ఫ్రెయిన్, టీలోలబుల్, ఎంక్రస్టియల్ మెల్టింగ్ అండ్ మినరలియస్ యుక్కు పనికిరాలను పంచ్‌దమణ్ అండ్ కంపెనీ, మద్రాస్—1(ఫోన్:21276) వారిచే వేలం వేయబడును. కేటలాగులు ఆఫీసునందు పొందవచ్చును.

ప్రకటన

అనంతపురము జిల్లాలోని కల్లు మరియు సారాయి అంగళ్లు 1971—72 అబ్కారీ లీజుకు (అనగా 1—10—71 నుండి 30—9—72 వరకు) 26—8—71 నుండి 4—9—1971 వరకు అనంతపురములో లాలాకా ఆఫీసు ఆవరణములో వేలము వేయబడును. వేలములో పాల్గొనదలచుకొన్నవారు సరియగు ఈ క్రింద కనబరచిన ఆఫీసులో మందుగా తెలుపుకొనవచ్చును.

1. జిల్లా కలెక్టరు, అనంతపురము.
2. డిప్యూటీ కమిషనరు (ఎక్సయిజు) కర్నూలు.
3. ఎక్సైజు సూపరింటెండెంటు, అనంతపురము
4. ఆయా తాలూకాలోని ఎక్సైజు సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు

కలెక్టరు (ఎక్సైజు),
అనంతపురము.

11—8—71.

డిజైనర్లు కావలెను

ప్లైవుడ్‌మీద రంగులో ఆర్ట్ వేయుగల డిజైనర్లు కావలెను. కోరే కనీస జీతం తెలుపుతూ, శాంపిల్స్‌తోపాటు 20 పై. కవరు జతపరిచి సంపండి. దిలీప్ ఏజన్సీ, రాజమండ్రి, S.Rly.

ప్రకటన

షెడ్యూలు దాఖలా ఇంటిలో వాకుమ్ను నా అవిభక్త తండ్రి అయిన సుబ్బరాయునికిన్ని చెరి ½ హక్కు వుంటున్నది. దీనిని నా తండ్రి జరిపేవల్లె సుబ్బరాయుడు విభక్తుడుమారుడు అయిన జరిపే వల్లే పుల్లయ్యకూ ½ వున్నత విభక్తుడయిన సరస్వతమ్మకూ ½ వున్నదానము వ్రాయించినారు. సదరు దానపత్రములు చెల్లవనరవు. అవి చెల్లవని నోటీసులు కూడా యివ్వబడినవి. సదరు దానము అస్తిని పుల్లయ్య సరస్వతమ్మ ఆయకంగాని విక్రయం గాని మరియేవిధమైన పరాధీనము చేసినయెడల అవి చెల్లవు. వారి వల్ల షెడ్యూలు దాఖలా అస్తిని గురించి ఎటువంటి దస్తావేజులు వ్రాయించుకొన్నప్పటికి, అట్లు వ్రాయించుకొన్నవారికి పిమాత్రము హక్కులు గానీ వుండ నేరవని యుండువల్ల తెలుపడమైనది.

షెడ్యూలు

తాడిపత్రి మున్సిపాలిటీమెజిస్ట్ జజారులో 11/331 గల మళిగెకు చెక్కుబంది.

తూ. అబూన్ అబ్దుల్‌సత్తారుసాబు మళిగె

ప. నందు.

వు. రోడ్డు.

ద. యోగ్యరావారియిల్లు యీ మధ్య పుల్లయ్య గారి తలవాకిలి గల ఇల్లు.

జరిపేవల్లె నాగవిదంబరయ్య,
తాడిపత్రి, 12.8.71.

కావలెను

శాల్వలు, షర్టింగులకు ఏజెంట్లు కావలెను రు. 500 వరకు ఆదాయము. బహుమతులు లభించు. శాంపిల్సు ఉచితము. వివరములకు: Jindals (APTM) Ludhiana.).

సి. పి. డబ్ల్యుడి. – వైజాగ్

టెండరు నోటీసు

విశాఖపట్నం పెద్ద బాంత్ పాలి స్టేట్ అండ్ సెకల్స్ లిమిటెడ్‌కు టవర్‌షెడ్ నిర్మాణము— సబ్‌వాగ్: కిందటి మురుగు పారుదల నిర్మాణము చేయుటకై టెండర్లు స్వీకరించు తారీఖు తేది 1 సెప్టెంబరు 1971 వరకు పొడిగించబడినది.

అంచనా విలువ రు: 1,85,264
ధరావతు రు: 4,632

సదరు పనికి టెండర్లను ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, వైజాగ్ సెంట్రల్ డివిజన్, సెంట్రల్ పి. డబ్ల్యు. డి, 6—53—4, వాల్తేర్ అప్‌లాండ్స్, విశాఖపట్నం—3 వారికి 1 సెప్టెంబరు 1971 సా. 3 గంటల వరకు స్వీకరించబడి అదేరోజు సా. 3.30 గంటలకు తెరువబడును. టెండరు షెడ్యూళ్లను అన్ని పని రోజులలోను 30.8.71 సా. 5 గంటల వరకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వారి నుండి పొందవచ్చును.

ఇతర వివరములలో మార్పు లేదు.

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్,
వైజాగ్ సెంట్రల్ డివిజన్,
సి. పి. డబ్ల్యు. డి., విశాఖపట్నం—3.

వల్ ప్రాజెక్ట్. విశాఖపట్నం

విశాఖపట్నం, నేవల్ ప్రాజెక్టు నందు ఈ క్రింద తెలిపిన పనులకు టెండరు దాఖలెంటుట జరిపేయుటకుగాను 25—8—1971వరకు వేర్వేరుగా దరకాస్తులను ఎం. ఇ. ఎస్., సి. పి. డబ్ల్యు.డి, రైల్వేస్, డి. జి. ఎస్. పి. మరియు పోర్టు ట్రస్టులలో తగిన తరగతులకు చెందిన కంట్రాక్టర్లనుండి కోరబడుచున్నది. అంచనా విలువ మరియు ధరావతు ఆయా బిడ్డముల కెదురుగ యివ్వబడినది.

1. సూచీ డిస్పెంజల్‌వర్కు—1.5లక్షలు —రు. 7500.
2. సింగిల్ ట్రైనీలకు నివాస వసతులు నిర్మాణము. రు 13 లక్షలు— రు. 32500
3. ఎక్స్‌టెన్ ట్రైనింగ్ టవర్ బిల్డింగ్ నిర్మాణము— రు. 10 లక్షలు — రు. 25000.
4. ఆసిడ్ స్టోర్ బిల్డింగ్ నిర్మాణము రు. 0.90 లక్షలు— రు. 4500.
5. కొన్నిభవనములో పంపర్ స్టోరాలెజ్ ట్రైనర్ ఫిట్టర్స్ నిర్మాణము— రు. 1.10 లక్షలు— రు. 5500

పూర్తి వివరములకు 11—8—71తేదీ ఇండియన్ ట్రేడ్ జర్నల్ చూడవచ్చును.

davp 681(18)71

హెవీ వెహికల్స్ ఫ్యాక్టరీ,

ఆవడి, మద్రాస్—54

(రక్షణ మంత్రిత్వ శాఖ)

ఆటోమాటిక్ ఆపరేషన్స్‌కు లగిసటువంటి లేడ్ పోర్టేజి రెగులేటింగ్ యూనిట్ ఒకదానికి జనరల్ మేనేజర్ వారు సీలు చేసిన టెండర్లను కోరుతున్నారు. టెండరు దాఖలెంట్లు పూర్తి వివరములు గల స్పెసిఫికేషన్‌లను అన్ని పని రోజులలోనూ 9—9—71తేదీవరకు పొందవచ్చును. ఇందుకొరకు రు. 5—15 (సేల్సు టాక్సుతో సహా— తిరిగి యివ్వబడదు) లకు పై ఫ్యాక్టరీ జనరల్ మేనేజర్ వారి పేర్న డ్రాఫ్ చేసిన పోస్టల్ఆర్డరును పంపుతూ, నెం. 901 / OT / HVF / Spares / M-3 Dated 31 July 1971 రు.ను పేర్కొంటూ టెండరు దాఖలెంట్లకు వ్రాయవలెను. పూర్తి చేసిన సీల్డు టెండర్లు టెండరు విలువలో 2 శాతం మొత్తమును ధరావతుగా డిమాండు డ్రాఫ్టు / డిపాజిట్ అట్ కాల్ రశీదు రూపములో జతపర్చిన వారిని 10—9—71 మ. 2 గంటలలోపు ఈ ఆఫీసులో స్వీకరించెదరు. వాటిని అదేరోజు సా. 3 గంటలకు హాజరగు టెండరర్ల ఎదుట తెరవబడును. పోస్టల్ ఆర్డర్లను పంపించునపుడు వాటిలో at the Post office at... అను చోట ఖాళీగా వదలవలెను. ఏమీ వ్రాయకూడదు. ఏ టెండరునైనను లేక అన్నింటిని పూర్తిగా లేక పాక్షికముగా కారణం వివరించకుండా నిరాకరించు హక్కు జనరల్ మేనేజరు వారుకలిగియున్నారు. davp 685(181)71

ది అనంతపురం శ్రీ వానవాలు వర్మ నెంటు ఫండు లిమిటెడ్.

శ్రీ కన్యకా పరమేశ్వరీ దేవాలయము, గాంధి బజారు, అనంతపురం.

షేరుహోల్డర్లకు నోటీసు

పై ఆఫీసు షేరు హోల్డర్లకు, కంపెనీ చట్టము 257 మేరకు తెలియజేయడమేమనగా 23—8—1971 వ తేదీన పై ఫండు ఆఫీసునందు సోమవారం ఉదయము 9—30 గంటలకు 3(మూడు) డైరెక్టర్లను ఎన్నుకొనుటకు గాను ఈ క్రింద కనబరచినవారి నామినేషన్లు చట్టము మేరకు దాఖలాఅయినవి

1. శ్రీ గాదంశెట్టి వెంకట రమణప్ప
2. శ్రీ రామర్ల కృష్ణయ్యగుప్త
3. శ్రీ ఆనంతపురం గుగ్గిళ్ల రాజులింగారెడ్డి,

అనంతపూర్, 11.8.1971

జయంతి తెప్పగుప్త, కార్యదర్శి ఇన్‌చార్జి

అనంతపురం శ్రీవానవాంబ పర్మనెంటు ఫండు లిమిటెడ్

శ్రీ కన్యకా పరమేశ్వరీ దేవాలయము, గాంధి బజారు, అనంతపురం.

లాటరీ టిక్కెట్లు

అన్ని రాష్ట్రముల లాటరీ టిక్కెట్లు రిజిష్టరు మూలముగా పంపుటకు రు.1—50 చేర్చి M. O. చేయుటయును. 30 టిక్కెట్లు కొన్నవారికి తపాలా ఖర్చు ఉచితం. (Byregd.) టిక్కెట్టు 1 రు 1—30 (By C.O.P.) SRI GURURAJA ENTERPRISES, Cuddapah.

ప్రకటన

గుంటూరు రామచంద్రపురం అగ్రహారం కాపులపాలెంలో జయపురపు సుబ్బారావుగారి కుమారుడు 1. పీరభద్రరావు, యీయన భార్య 2. సత్యవతమ్మ. వీరి పైనరు కుమారుడు 3. పీరసుబ్బారావుకు గార్జియన్ తండ్రి నె. 1 రు జయపురపు పీరభద్రరావు గార్జ తాలూకు గుంటూరు రామచంద్రపురం అగ్రహారం మందలోని మునిసిపల్ పాత వార్డు నె. 16 రు కొత్త వార్డు నె. 19 రు బ్లాకు నెంబరు9 టవున్ సర్వే నె. 555 రు విస్తీర్ణం చ. అ. 1681 లకు సరి ఆయిన ప్రస్తుతం మునిసిపల్ నె. 19 / 139 రు గల మేడపెంకుటి ఇల్లు స్థలమును సదరు వారివల్ల నేను ది. 23—7—1971నం. తేదీన క్రయంపొంది విక్రయ ఎగ్రిమెంటును వ్రాయించుకొనియుంటిని. వారి వల్ల నేను ది. 21.8.71 నం. తేదీన క్రయ దస్తావేజును వ్రాయించుకొని రిజిస్టరు చేయించుకొనుటకు సిద్ధముగా వున్నాను. సదరు వారలు ఎవరికై న బాకీలువున్న ఎడల ఆట్టి బాకీదార్లు ఈక్రింది అడ్రసుప్రకారం పై చెప్పబడిన తారీఖులోపు నాకుతెలియపర్చవలయును. అలాతెలియపర్చనిబాకీలకు మేముబాధ్యులముకాము. సదరు విక్రయ విషయంలో ఎవరికైనాఆక్షేపణలున్నయెడల పై తేదీలోగానాకు తెలియపరచవలెను. అట్లు కానిచో ఆక్షేపణలు లేనట్లు ఎంచబడునని ఇందుమూలముగా యావన్మందికితెలియచేయడమైనది. అడ్రసు: గుంటూరు కన్యకాపరమేశ్వరి పీఠి కాపురస్తులు వారలకురాంబాబుగారిభార్యనరబ్బాదేవిబాబ్ C/o ఏరలురాం శ్రీ కిషన్ కొట్టువారు ఆడ్డి సామానులు వల్లయి చేయబడును. మెయిన్ రోడ్డు, గుంటూరు—3. పానునెం. 20535

సి. పి. డబ్ల్యు. డి. వైజాగ్

ఈ క్రింద వివరించిన పనికి టెండర్లు స్వీకరించు గడువు తేది 27 ఆగస్టు 1971 వరకు ఇందు మూలముగా పొడిగించడమైనది.

మెస్సర్స్ భారత్ పెట్రోలియం అండ్ వైజాగ్ లిమిటెడ్‌కు విశాఖపట్నం పెద్ద టవున్‌షిప్ నిర్మాణము— 1 వ దశ— సబ్‌వాగ్:— పైపు మరి—కమ్— సర్వీసు స్ట్రాట్‌లిల్డింగ్ పోర్టనును, ఇంటర్నల్ వాటర్ సప్లయి, శానిటరీ ఇన్‌స్టలేషన్స్ (1 వ దశ) లో సబ్ నిర్మాణము— మిగతా పని—

అంచనా విలువ రు: 77966— వివరణ క్రింద యివ్వబడినది.

బిల్డింగ్ పోర్షన్: రు. 66418

ఇంటర్నల్ వాటర్ సప్లయి, శానిటరీ ఇన్‌స్టలేషన్స్: రు. 11548.

ధరావతు: రు. 1949.

పై తెలిపిన పనికి టెండర్లను ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, వైజాగ్ సెంట్రల్ డివిజన్, సెంట్రల్ పి. డబ్ల్యు. డి, 6—53—4 వాల్తేర్ అప్‌లాండ్స్, విశాఖపట్నం—3 వారిచే 27 ఆగస్టు 1971 సా. 3—00 గంటల వరకు స్వీకరించి అదేరోజు సా. 3—30గంటలకు తెరువబడును. టెండరు షెడ్యూళ్లను ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వారినుండి అన్ని పని రోజులలోనూ 25 ఆగస్టు 1971 సా. 5 గంటల వరకు పొందవచ్చును. ఇతరవివరములలో మార్పు లేదు.

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్,
వైజాగ్ సెంట్రల్ డివిజన్.

సి. పి. డబ్ల్యు. డి. వైజాగ్

ఈ క్రింద వివరించిన పనికి టెండర్లు స్వీకరించు గడువు తేది 6 సెప్టెంబరు 1971 తేది వరకు యిందు మూలముగా పొడిగించబడినది.

మెస్సర్స్ భారత్ పెట్రోలియం అండ్ వైజాగ్ లిమిటెడ్‌కు విశాఖపట్నం పెద్ద టవున్‌షిప్ నిర్మాణము— 1 వ దశ— సబ్‌వాగ్:— పైపు III క్వార్టర్లు 132 నెం బర్లు నిర్మాణము 55 నెం. పరిమితుడి ఇంటర్నల్ వాటర్‌సప్లయి, శానిటరీఇన్‌స్టలేషన్స్—మిగతా పని.

అంచనా విలువ రు: 351708— వివరణ క్రింద యివ్వబడినది.

బిల్డింగ్ పోర్షన్— రు. 299110

ఇంటర్నల్ వాటర్ సప్లయి, శానిటరీ ఇన్‌స్టలేషన్స్— రు. 52598.

ధరావతు రు: రు. 8793.

పై తెలియపర్చిన పనికి టెండర్లను ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వైజాగ్ సెంట్రల్ డివిజన్, సెంట్రల్ పి. డబ్ల్యు. డి, 6—53—4 వాల్తేర్ అప్ లాండ్స్, విశాఖపట్నం—3 వారిచే 27 ఆగస్టు 1971 సా. 3—00 గంటల వరకు స్వీకరించి అదేరోజు సా. 3—30గంటలకు తెరువబడును. టెండరు షెడ్యూళ్లను ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వారినుండి అన్ని పని రోజులలోనూ 25 ఆగస్టు 1971 సా. 5 గంటల వరకు పొందవచ్చును. ఇతరవివరములలో మార్పు లేదు.

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్,
వైజాగ్ సెంట్రల్ డివిజన్.

రాష్ట్రభవిష్యత్తుకు దెబ్బ

ముఖ్యమంత్రి హెచ్చరిక

(1 వ పేజీ తరువాయి)

న్నారని అన్నారు.

తెలంగాణా ఉద్యమం

ఇలా కార్యక్రమాలు జరుపుతుంటే ఇష్టం లేని వారు పదవులకు ప్రాకులాడేవారు తెలంగాణా ఉద్యమం అంటూ బరిటి తీసుకు వచ్చారు.

ఇందు వలన లాభపడిన వారు ఎవరు? లాభ పడినవారికంటె నష్టపడిన వారే ఎక్కువ. నాగార్జునసాగర్ ప్రాజెక్టు కార్యక్రమం చాలా వరకు తెబ్బతిన్నది. నీళ్ళు రాలువలలోకి పదితే కార్యక్రమం ఒక సంవత్సర కాలం వాయిదా వేయవలసి వచ్చింది. ఇంకా అనేక యితర కార్యక్రమాలు ఆగిపోయాయి. తెలంగాణా వెనుకబడిన మాటనిజమే. అయితే ఈప్రాంతం ఎవరో నలుగురు మంత్రులయితో మరి కొందరికి ఇంకో ఉద్యోగాలు వస్తేనో ప్రజలు బాగుండేదేమీలేదు. దాని లాభాన్ని పొందని ప్రజలనే వారు వెనుకబెట్టుకుని చేసిన పనులతో అభివృద్ధి కుంటుపడింది.

ఇకముందయినా మీరు యిదొకపాటుగా తెలుసుకోవాలి. రైతులకు ఉపయోగకరమైన కార్యక్రమాలు చేసేవారే పదవులలో వుండాలని ప్రజలు గుర్తించాలి. పెద్దలోపమున్నోళ్ళే వారు కాదు. ప్రజల అవసరాలను శ్రేయస్సును కాంక్షించి స్వయంపరిచయే స్థిరమైన ప్రభుత్వం పై నమ్మకి అభివృద్ధి ఆధారపడి వుంది. అందువలన మీరంతా శ్రీ బ్రహ్మానందరెడ్డిగారి ప్రభుత్వాన్ని గట్టిగా సమర్థించాలి. అని శ్రీ సిద్ధారెడ్డి చెప్పారు.

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి తమ ప్రసంగంలో ఇంకా యిలా అన్నారు. పెద్ద ప్రాజెక్టు నిర్మాణము చేసుకుంటున్నాము. కాలువలు యింకా త్రవ్వాలి. త్రవ్వుతున్నాము. ప్రతి సంవత్సరం పది పడకొండు కోట్లు రూపాయలు ఖర్చు పెడ్తున్నాము. కాని ఆ డబ్బంతా పాపకాలరాయడు నోట్లోకి వెళ్ళినట్లు వెళ్ళిపోతోంది. ఇప్పటికి రు 170 కోట్లు నాగార్జునసాగర్‌పై ఖర్చు చేసినప్పటికీ ఆశించినట్లు మొత్తం 20 లక్షల ఎకరాల భూమిని సాగులోకి తేవడానికి ప్రయత్నం చేస్తున్నాము.

దేవుని దయ వుంటే వచ్చే మూడు నాలుగు సంవత్సరాలలో యుద్ధప్రాతిపదికగా కార్యక్రమాలు పూర్తి చేసి రైతులకు సహాయ పడాలని ప్రభుత్వం వాంఛ.

సోపం పెద్ద నిర్మాణం

అలాగే పోచంపాడుకోసం గట్టిగా ప్రయత్నాలు చేస్తున్నాము. తొమ్మిది కోట్ల రూపాయలకు తక్కువ కాకుండా ప్రతి సంవత్సరం ఖర్చు అవుతోంది. ప్రపంచ బ్యాంకు వారు కూడా సహాయ పడడానికి అంగీకరించారు. ప్రజాప్రతినిధులుగా ఉన్నప్పుడు ప్రజల కోర్కెలను తీర్చి యావచ్ఛక్తిని వినియోగించి అందరిని సంతృప్తి పరచడానికి ప్రయత్నం జరగాలి. ఆ విధంగా జరుగు తున్నందుకు సంతోషిస్తున్నాను.

ఎడమ కాలువపై వున 33, కుడికాలువ పైవున ఎనిమిది మొత్తం 41 ఎత్తిపోతల పథకాలను వచ్చే రెండు సంవత్సరాలలో పూర్తి చేయాలని శ్రీ సిద్ధారెడ్డిగారి సంకల్పం. మూడు కోట్ల రూపాయలు దీనికి ఖర్చు అయినప్పటికీ గ్రామాలలో చిన్నరైతులు ఇంకా కొంచెం మంచి బతుకు బ్రతికే అవకాశం ఏర్పడు తుంది.

అవకాశం యిస్తే ప్రజలు కష్టపడతారనే విషయం ఇక్కడ నిరూపణ అయింది. ఇదే విషయాన్ని నేను ఢిల్లీలో చెప్పాను. దేశంలో మరే ఇతర ప్రాజెక్టు విషయంలో కానివిధంగా నాగార్జునసాగర్ ప్రాజెక్టు నుండి నీరు యిచ్చిన సంవత్సరమే రైతులు భూమిని సాగులోకి తెచ్చారు.

తుంగభద్రప్రాజెక్టు క్రింద యింకా సగం భూమి సాగులోకి తేవలసి వుంది. ఇందుకు మన రైతాంగాన్ని అభినందిస్తున్నాను. నాగార్జునసాగర్ ప్రాజెక్టు లేకపోతే ఈ ప్రాంతంలో ఏముంది? మూడు లక్షల ఎకరాల భూమి ఎడమరాలువ కింద సాగులోకి వచ్చింది. దీనిని మరొక 70 వేల ఎకరాలకు పెంచాలని సిద్ధారెడ్డిగారు చేస్తున్న ప్రయత్నం సంతోషకరమైన విషయం.

మిర్యాలగూడాలో పంచదార మిల్లు

మిర్యాలగూడాలో ఒక పంచదార కర్మాగారంకోసం రైతు సొమ్ము తెప్పించాము. ప్రాంతీయ సంఘం నుండి కొంత డబ్బు యివ్వబోతున్నారు.

ఈ ప్రాంతానికి నడికూడి—పిడీసగార్ రైలుమార్గం నేయాలని ఢిల్లీలో చెబుతున్నాము. క్రొత్త రైలు మార్గాలలో దీనికి మొదట కేంద్రప్రభుత్వం హామీ యిచ్చింది. ఇంకా మనం కష్టపడాలి. మాటలు చెప్పి లాభంలేదు. మీలో విశ్వాసం కలిగితేనే ప్రభుత్వానికి కొండంత బలం, కష్టపడకుండా మాటలు చెప్పినందువల్ల పంటలు పండవు. అవిధంగా శక్తిని క్షీణింప చేసుకోకూడదు. పంచవర్ష సంవత్సరాలుగా పేదరికం పోగొట్టి వేసి శమకారదశలో ఉన్న ప్రజలకు కొత్త శక్తిని, కూతత తేజస్సును, కలిగించాలంటే యీమధ్యకాలం కష్టపడాలి. కేవలం వేసుకొని ప్రయోజనం లేదు. ఈ విధంగానన్న ప్రజలలో అవేశాలు మొగ్గవు సెల్ఫాయికాకుండా తట్టికి పిడ్డను కాకుండా ఆ ప్రాంతానికి ఈ ప్రాంతానికి, ఆకులానికి, ఈ కులానికి మధ్య తగాదాలు సెట్టవుతుందువలన అయినంత వారికి మిగిలేది తగాదాలే.

జూపిలేనివారికి భూమినత కట్టించి, మన్ను కొనడానికి ఋణసౌకర్యాలు కల్పించి, గ్రామాలలో అధిక వడ్డీక్రింద పేదజనం నలిగిపోకుండా బ్యాంకుల నుంచి ఆర్థిక సహాయం అందజేయడం కోసం జరుగు తున్న కృషిని ముఖ్యమంత్రి వివరించారు.

ఆవిధంగానే తరుణి ఆతాయం పెంచడానికి, బక్కచిక్కిన ప్రజానీకం కొంచెం ఇనుమడించడానికి ప్రభుత్వం జరిపిన కృషి మరువరానిదని ఆయన అన్నారు.

రాష్ట్రంలో ఈ విధంగా నిర్మాణాత్మక ప్రభుత్వం పరిస్థితులు గురించి అయిన ప్రస్తావించారు. తెలంగాణా ప్రాంతంలో పరిస్థితి మరితీవ్రంగా వున్నదని సెంట్రంటూ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు. కిలో రూపాయికి మించకుండా పిడియం సరఫరా చెయ్యమని జిల్లా కలెక్టర్లను ఆదేశించినట్లు ఆయన చెప్పడంజరిగింది. ఇటువంటి కష్టకాలంలోనే పార్టీలు కక్షలు, ప్రాంతీయ నిజేధాలు లేకుండా అందరూ ఈ కార్యక్రమంలో కలవాలని ఆయన విజ్ఞప్తిచేస్తూ ఇలా అన్నారు.

"నేను మీకు మనవి చేస్తున్నాను. ఏదేమైనా ప్రభుత్వం పురోగమించే కార్యక్రమాలు సాగుతాయి. ఈ విషయాన్ని మీరు గుర్తించి, స్థిరమైన, సమర్థవంతమైన ప్రభుత్వాన్ని బలపరచాలి. వాళ్ళుచెప్పిన మాటలు, నీళ్ళు చెప్పిన మాటలకు మోసపోకండి. అందువల్ల మీకు వచ్చే ప్రయోజనం లేదు. మన శక్తి క్షీణింపచేసుకుని నాగార్జునసాగర్ నీరు విడుదల వాయిదా వేయడం జరిగిందని సిద్ధారెడ్డిగారు చెప్పినట్లు అభివృద్ధి కార్యక్రమాలు వాయిదా వేసుకుంటే నష్టపోయేది మనమే. ఇందువలన ఎవరికైనా ముగ్గురు నలుగురికి లాభం వస్తుందేమో నాకు తెలియదు. కాని ఎప్పటికో మంత్రి పదవి వచ్చినందువలన మీకు ఒరిగేది ఏమీలేదు. దేశ అభివృద్ధిలో వారు కూడా భాగస్వాములుగా లేనంతవరకు మంత్రి అయినా ముఖ్యమంత్రి అయినా లాభంలేదు. మునిసిపాలిటీలో కుర్రలాగ, కృంగి కృశించివనికి ప్రభుత్వం ఆసరాగా వుండాలి. పదిమందికడుపునిండి, తొంభై మందికి నిండకపోతే దేశం చాలా ప్రమాదకరమైన పరిస్థితులలో చిక్కుకుంటుంది. సాంఘిక న్యాయం చేకూర్చాలన్నదే ప్రభుత్వ లక్ష్యం కావాలి. ఆ కృషిలో మీరంతా ప్రభుత్వంతోసహకరించండి.

కూర్మపల్లి గ్రామంలో జరిగిన బహిరంగ సభలో ప్రసంగిస్తూ దేశంలో కోటీశ్వరుడు కూటికి లేనివానికి మధ్యవున్న తారతమ్యాలు తగ్గించనంతకాలం దేశం శాంతి యుతంగా మనలేదని శ్రీ బ్రహ్మానందరెడ్డి అన్నారు. ఈ సభకు ప్రజోక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ పి. సర్వారెడ్డి, విద్యుత్ శాఖ మంత్రి శ్రీ వాసిరెడ్డి కృష్ణమూర

దేవాలయ నిధులతో నడిపే విద్యాలయాల్లో నాస్తికులైన ఉపాధ్యాయుల తొలగింపు

మంత్రి రామలింగరాజు ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 17 : దేవాలయ నిధులతో నడుపబడే విద్యాలయాలలో నాస్తికులైన ఉపాధ్యాయులను వెంటనే తొలగించడం జరుగుతుందనీ, ఆ విద్యాలయాలలో దైవ వ్యతిరేక ప్రచారం కొనసాగేందుకు ఎలాంటి అవకాశం కలిగించబోమని నిన్న శాసనసభలో ఆంధ్రప్రదేశ్ 1966 దేవాదాయ ధర్మాదాయ సంస్థల చట్టములో కొన్నివర్గములు ప్రవేశపెడుతూ ప్రతిపాదించిన సవరణ బిల్లుపై చర్చ సందర్భంగా సమాధానమిస్తూ దేవాదాయశాఖ మంత్రి శ్రీ రుద్రరాజు రామలింగరాజు ప్రకటించారు.

రాష్ట్రంలోని చిత్తూరు, నల్గొండ, తూర్పుగోదావరి జిల్లాలలోని అన్ని పాఠశాలల్లోనూ ప్రయోగాత్మకంగా హిందూమతం, ఆమత ప్రవక్తలు, మహనీయులపై చరితముల గురించి ప్రచారం సాగించేందుకు ప్రభుత్వం పూనుకున్నదనీ, పథకం విజయవంతమైతే మిగతా జిల్లాలలో కూడా ప్రవేశపెట్టబడుతుందనీ, ఆయన అన్నారు.

సభాధ్యక్షస్థానంలో శాసనమండలి ఉపాధ్యక్షుడు శ్రీ మస్కర్షా ఉన్నారు.

దేవాలయ ట్రస్ట్ బోర్డులో సభ్యులనియామకంలో సభ్యులు సూచించిన మేరకు సంస్కరణ చేసేందుకు ప్రయత్నిస్తామని మంత్రి సభలో హామీ యిచ్చారు. లౌకిక సిద్ధాంతాలకు కట్టుబడి తగిన విధంగా ధర్మానికి భంగమౌని కలుగకుండా చూస్తామని ఆయన అన్నారు.

తిరుమల దేవస్థానంవారు నడుపుతున్న అనేక విద్యాలయాలు కేవలం ఉద్యోగుల పిల్లల విద్యా సౌకర్యార్థం కోసం ఏర్పాటు చేయటం జరిగిందని, న్యూఢిల్లీలో శ్రీ వేంకటేశ్వర ఆర్ట్స్ కళాశాలను ఢిల్లీ విశ్వవిద్యాలయంవారికి అప్పచెప్పేందుకు, అందుకు సంబంధించి ఆ కళాశాల నిర్మాణానికి అయిన ఖర్చు రాబట్టే విషయములో సంప్రదింపులు జరుగుతున్నాయనీ, అలాగే హోస్పేట్ కొండలలో ఏర్పాటు చేసిన పబ్లిక్ స్కూలును కూడా రద్దు చేయడం జరిగిందనీ, భవన్నీకూడా దేవాలయానికి సంబంధించి ఏటివల్ల ధైవసంబంధ ప్రచారానికి విలులేదు కనుక ఈ చర్య తీసుకొనడం జరిగిందని మంత్రి చెప్పారు.

ఆంతకుముందు చర్చలో పాల్గొంటూ పలువురు సభ్యులు రాష్ట్రంలోని పెక్కు దేవాలయాల జీర్ణావస్థలో ఉన్నాయి అనీ, ప్రభుత్వం ప్రతి దేవాలయానికి సరిపోయే రూపాయల చొప్పున భర్తీచేసి దేవాలయ పునరుద్ధరణ గావించవలసి కోరారు. హిందూ మత పునరుద్ధరణకు మత ప్రచారానికి ఈ దేవాలయాల ఆదాయాలను ఖర్చు చేయాలని, దురదృష్టవశాత్తు లౌకిక సంబంధమైన విషయాలకు ఈ ధనం వెచ్చింపబడుతున్నదనీ ఆయన చెప్పారు. తిరుమల తిరుపతి దేవాలయ నిధులను మతేతర కార్యకలాపాలకు ఖర్చు చేయకూడదని ఆయన కోరారు.

దేవాలయ ఉద్యోగుల పిల్లల సౌకర్యార్థం దేవాలయ నిధులతో పాఠశాలలను నడపడం కంటే పనులు మంచివే అనీ, దేవాలయ ఉద్యోగుల పిల్లలకు విద్యా సౌకర్యాలను మరింత ఎక్కువగా కలుగజేయాలనీ శ్రీ గుంటూరు బాపనయ్య (అ. క.) అన్నారు.

శ్రీ వి. పి. రాఘవాచారి (ఉపాధ్యాయ) మాట్లాడుతూ, తిరుమల తిరుపతి దేవాలయములో వ్యాపార దృక్పథం పోకడలు ఎక్కువగా కనిపిస్తున్నాయనీ, ఆధ్యాత్మిక దృక్పథం అనేది కరువై పోయిందనీ, తిరుమల తిరుపతి దేవస్థానం, యాత్రాస్థలమో, విహార స్థలమో కనుగొనడం కష్టం అయిందనీ అన్నారు. దేవాలయ ఉద్యోగులు యాత్రికుల పట్ల చాలా నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తున్నారనీ, తిరుమల దేవస్థానములో చాలా పెద్ద మనుషులకు ఇచ్చే ప్రత్యేక దర్శనం ఏర్పాట్లను తొలగించి భక్తులందరికీ సమానత్వం కలిగించాలని ఆయన కోరారు.

చిన్న చిన్న దేవాలయాలలో దేవుళ్లకు పూజాపునస్కారాలు లేక చాలా దైన్యావస్థలో ఉన్నాయనీ, కొంతమంది అర్చకులు అలాంటి దేవాలయాలలో పూజా నిమిత్తం యాచించడం చాలా హృదయవిదారకమైన స్థితి అని ఆయన అన్నారు. లౌకిక సిద్ధాంతాల పేరుతో మతరాష్ట్రమని చెప్పుకుంటూ మతప్రచారం సాగించడం లేదు. మీరూ కులవారు నెల్లూరు మేనా విద్యాలయాలలో మతప్రచారం కొనసాగిస్తూనే వున్నారు.

సంఘంలో అధ్యాత్మికత అన్నదే పోతూ వస్తున్నదనీ కనీసం దేవాలయ ఆదాయాలతో నడిపే విద్యాలయాలలోనైనా మత ప్రచారం జరగాలి. ప్రతి హరిజన వస్తీలోనూ హిందూ దేవాలయాలు నిర్మించాలి.

దేవుడు లేడనే వారంతా ప్రభుత్వ పాఠ్యపుస్తకాలలో లౌకికసిద్ధాంతవాదులు. కాని మతగురించి హరిజనులకు తెలియజేయడం అవసరం అని తీర్మానించారు. ఇది చాలా గర్హించదగ్గ విషయం. హిందూదేశంలో హిందూమత ప్రచారం జరుగకపోవడం. తిరుమల స్వామివారి పేరుపెట్టి తిరుపతి విశ్వవిద్యాలయంలో భగవద్గీత గురువారంనాడు పక్కనుంచి రెండు విమానాలలో పాలంవిమానాశ్రయంలో దిగిన భారత దౌత్యసిబ్బంది వారి కుటుంబ సభ్యులు.

ఈ సంవత్సరాంతంలోగా, ఇజ్రేల్‌తో సంఘర్షణ పరిష్కారం

ఈజిప్టు కృతనిశ్చయం గురించి ప్రెసిడెంట్ అన్వర్ సాదత్ పునరుద్ఘాటన

కైరో, ఆగస్టు 17 : ఈ సంవత్సరం అక్టోబరులోగా రాజకీయంగా గానీ, లేక పోతే సైనికంగా అయినాగానీ, ఇజ్రేల్‌తో సంఘర్షణ గురించి తేల్చివేయాలనే ఐక్య అరబ్ రిపబ్లిక్ కృత నిశ్చయాని, ప్రెసిడెంట్ అన్వర్‌సాదత్ పునరుద్ఘాటించారు.

విద్యార్థి సంఘాల నాయకుల నుద్దేశించి ఐక్యఅరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు నిన్న ప్రసంగం చేస్తూ, శాంతియుతంగా యీ సంక్షోభాన్ని పరిష్కరించుకోవ ప్రయత్నం చేస్తామనీ, ఇజ్రేల్ నిర్మూలన ఎత్తుగడలను, దురాక్రమణ నష్టకాలను తెలుపుదు చేస్తున్నదనీ పేర్కొన్నారు.

మన భూభాగంలో ఏదైనా భాగం ఆక్రమింపబడితే, యీ ఆక్రమణ ఏదో ఒక విధంగా తురకు తప్పక తొలగించివేయబడుతుంది. అని శ్రీ అన్వర్ సాదత్ అన్నారు.

నైలునది నుంచి యూఫ్రటీస్ దాకా వ్యాపించి ఉండే బృహత్తర ఇజ్రాయిల్‌ను సృష్టించాలనే జియోనిస్టు స్వప్నాన్ని సఫలీకృతం చేయాలనే సామ్రాజ్య వాదపు ఎత్తుగడ, ఉద్యమం ఐక్య అరబ్ రిపబ్లిక్‌కు ఎదు

(మిగత 4వ పేజీలో)

కొత్త సౌకర్యాలతో విజయవాడ తూర్పు బుకింగ్ ఆఫీసు

జనరల్ మేనేజర్ థామస్ ప్రారంభోత్సవం

విజయవాడ, ఆగస్టు 17 : రైల్వేలలో వివిధ రకాల రైల్వే ఆస్తుల దొంగతనాలు అరికట్టటం ద్వారాను, రైల్వే వినియోగదారులు (యూజర్స్) సహకారం ద్వారాను ప్రయాణికులకు ఇతోధిక సౌకర్యాలను కల్పించడానికి వీలు కాగలదని నిన్నటికడ్డ,విజయవాడ రైల్వే స్టేషన్‌లో నూతనమైన మార్పులు చేయబడిన విజయవాడ తూర్పు బుకింగ్ ఆఫీసును ప్రారంభోత్సవం చేస్తూ, దక్షిణమధ్య రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ ఎం. థామస్‌గారి పేర్కొన్నారు.

సుమారు 32 వేల ఖర్చులో, ఇతోధిక సౌకర్యాలతో కూడిన మార్పులతో ఒక విధంగా పునర్నిర్మితమైనట్లు చెప్పదగిన తూర్పు బుకింగ్ ఆఫీసుకు ప్రారంభోత్సవ సభకు, స్థానిక ఎం. ఎల్. ఏ., డాక్టర్ టి. వి. ఎస్. చలపతిరావు అధ్యక్షత వహించారు.

తమ అధ్యక్ష ప్రసంగంలో డాక్టర్ చలపతిరావు, ప్రయాణికులకు విశ్రాంతి, తినుబండారాలు, మొదలైనవాటి సౌకర్యాలు పెంపొందించవలసిన ఆవశ్యకతను నొక్కి చెప్పారు. రైలు బండ్లలో ఇప్పుడున్న కండక్టర్‌ల సంఖ్యను పెంచినట్లయితే, ఇటు ప్రయాణికులకు సౌకర్యం కలగటమేగాక, రేటింలో పలువురు మీద ట్యోగులకు ఉపాధి కల్పన చేసినట్లు కాగలదని ఆయన అన్నారు.

అంతకుముందు, విజయవాడ డివిజనల్ కమర్షియల్ సూపరింటెండెంట్ శ్రీ ఎస్. వి. శాస్త్రి, జనరల్ మేనేజరును, తదితరులను పరిచయం చేశారు.

శ్రీ టి తమ ప్రసంగం కొనసాగిస్తూ, ఇంకా ఎన్నో సౌకర్యాలు చేయాలనే అభిలాష ఉన్నదనీ, అటంకం అల్లా అర్థిక ముడులే నని, ఇంతవరకు, లోగడ ప్రయాణికుల సౌకర్యాల నిమిత్తము ప్రస్తుత కార్యక్రమం క్రింద రు. 7,80,000 ఖర్చు అయిందనీ, తెలియజేశారు.

ఈ బుకింగ్ ఆఫీసు పునర్నిర్మాణం పీఠ్రవరి 1971లో ప్రారంభమై, ఆగస్టు 16 న పూర్తి అయింది.

ఈ నిర్మాణం అతి త్వరలో పూర్తిచేయడానికి కృషిచేసిన సర్వ ఇన్స్పెక్టర్లు శ్రీ వి. పి. అర్యుగిం, శ్రీ సోమసుందరంగారులకు జనరల్ మేనేజర్ శ్రీ థామస్ ప్రశంసా పత్రాలను (జస్టిఫికేట్ ఆఫ్ మెరిట్) బహు రు. 100 నగదును బహూకరించారు.

కొత్త హంగులతో బుకింగ్ ఆఫీసును పునర్నిర్మించి నిర్మాణ కార్యక్రమములో గమనించదగిన లక్ష్య చేసిన ఇంజనీరింగ్ సిబ్బందిని అందరి పేర్లను ప్రకటించి వారికి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సమావేశానికి శ్రీ సంతానం వందన సమర్పణ చేశారు.

సర్కారు జిల్లాల మెట్ట ప్రాంతాలకు ప్రత్యేక బోర్డు

రెవెన్యూబోర్డు సభ్యుడు శ్రీ భగవాన్‌దాసుకు కృష్ణా జిల్లా మెట్ట ప్రాంతాలవారి అభ్యర్థన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

కొత్తపేట, ఆగస్టు 17 : సర్కారుజిల్లాలలో దేనుకజిడిన మేరకు ప్రాంతాలన్నిటికి కలిపి రాయలసీమవలె ఒక ప్రత్యేక బోర్డు ఏర్పాటుచేయాలని రెవెన్యూబోర్డు సభ్యులు శ్రీ ఎన్. భగవాన్‌దాసుకు. నిన్న ఇక్కడ కందికచర్ల, నందిగామ, జగ్గయ్యపేట నియోజకవర్గాల అధ్యక్షులు సమర్పించిన మెమోరాండంలో అర్థించారు.

సర్కారు జిల్లాలంటే అభివృద్ధిచెందిన జిల్లాలని పేరని, అలాగే కృష్ణా జిల్లా అంటే చాలా భాగ్యవంతమైన జిల్లా అనే ప్రశస్తి అని అయితే 17 నియోజకవర్గాలు గల కృష్ణాజిల్లాలో 9 నియోజకవర్గాలు సర్కారు ఎక్కువ భాగం రాయలసీమవలె, తెలంగాణా ప్రాంతం వలె వెనుకబడి ఉన్న ప్రాంతమని ఎవరికీ తెలియదన్నారు.

కృష్ణాజిల్లాలో నందిగామ, జగ్గయ్యపేట ప్రాంతాలకు నాగార్జునసాగర్ జలాలు సరఫరా చేయించటం ద్వారా ఈ ప్రాంతాల అభివృద్ధికి దోహదం చేయగలదని వారు సూచించారు.

శ్రీ భగవాన్‌దాసు విప్ర సాయంత్రం ఇక్కడి హరిజన కాలనీ శ్రీనివాసపురంకు ప్రారంభోత్సవము చేశారు. జిల్లాపరిషత్ అధ్యక్షులు శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు కాలనీ గృహాలకు విద్యుచ్ఛక్తి సరఫరాకు ప్రారంభోత్సవం చేశారు.

తరువాత శ్రీ భగవాన్‌దాస్ ప్రక్కనేవున్న గణపవరం గ్రామములో నీటి పథకానికి దీపాలకు ప్రారంభోత్సవము చేశారు.

శాసనమండలికి ఎన్నిక

కాంగ్రెస్ అభ్యర్థిగా శ్రీమతి గరుసీళ్ళ భ్రమరాంబ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 17 : ఆంధ్రప్రదేశ్ శాసనమండలికి శాసనసభ నియోజకవర్గం నుంచి ఖాళీ అయిన కాంగ్రెస్ సభ్యత్వానికి కీర్తిశేషులు మరిపిల్ల బిట్టిగారి సతీమణి శ్రీమతి మరుపిల్ల భ్రమరాంబ పేరును రాష్ట్ర కాంగ్రెస్ సంఘం కేంద్ర ఎన్నికల సంఘం అమోదానికి పంపినట్లు తెలుస్తున్నది.

శ్రీ కాసు వెంగళరెడ్డి రాజీనామా వల్ల నిర్వడిన ఖాళీకి ఈ నెలాఖరుకు ఎన్నిక జరుగుతుంది.

బంగ్లా శరణార్థులలో స్వాతంత్ర్య కాంక్ష

సెనెటర్ కెనెడీ వివరణ : శ్రీమతి గాంధీతో చర్చలు

న్యూఢిల్లీ, ఆగస్టు 17: అమెరికా సెనెటర్ ఎడ్వర్డ్ కెనెడీ నిన్న ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీని కలుసుకుని బంగ్లా శరణార్థుల సమస్యల్లో వివరంగా చర్చించారు.

వీరిరువురు 45 నిముషాలపాటు చర్చించారు. ఈ సమావేశంలోనూ భారత్, రష్యాల స్నేహం మరియు పలు చర్చలలో సమస్యలు చర్చించి.

ఈ సమావేశానంతరం సెనెటర్ కెనెడీ విలేకరులతో మాట్లాడుతూ భారత్ ఎమర్జెన్సీలో సమస్యలన్నీ శ్రీమతి ఇందిరా గాంధీ ప్రధానితో సమస్యలన్నీ చర్చించినట్లు చెప్పారు.

తూర్పుబెంగాల్‌లో పాక్ పాలకులు హత్యాకాండ జరిపేలని తానిప్పుడు నమ్ముతున్నానని కెనెడీ అన్నారు.

భారత్‌లోవున్న శరణార్థులను తాను కలుసుకుని మాట్లాడానని స్వతంత్ర బంగ్లాదేశ్ కొరకు వారిలో బలంగా పుట్టుదల తాను గమనించానని ఆయన తెలిపారు.

రాజకీయ సంప్రదింపుల ద్వారా తూర్పు సమస్య పరిష్కారం కాగలదని తాను ఆశిస్తున్నానని, శాంతియుతంగా పరిష్కారం సాధించుదామనే అమెరికా ప్రభుత్వం, పాకిస్తాన్‌కు అయుధాలు, ఆర్థిక సహాయాన్ని నిలిపివేయగలదని కూడా ఆశిస్తున్నానని కెనెడీ పేర్కొన్నారు. అయితే ప్రస్తుతం కొనసాగుతున్న సహాయాన్ని ఆపివేయడం సాధ్యపడదని ఆయన ఒక విలేకరి ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

లారీ డ్రయివర్‌కు 6 మాసాలు జైలుశిక్ష

విజయవాడ, ఆగస్టు 17: శ్రీ పిడికిటి వెంకటేశ్వరరావు అనే లారీ డ్రైవర్‌కు నిన్న నాల్గవ అడిషనల్ జ్యూడిషియల్ ఫస్టుక్లాస్ మేజిస్ట్రేట్ శ్రీ టి. వి. రమణమూర్తి 6 మాసములు జైలు శిక్ష విధించారు.

27—10—70న తేదీన కృష్ణా బ్యారేజి సమీపంలో శ్రీ వెంకటేశ్వరరావు లారీని అజాగ్రత్తగా తోలి పెద్దూరి అనూరాయ అనే ఆమె మరణానికి కారకులైనారని ప్రాసిక్యూషన్ వారి వాదం.

ఈ కేసును అప్పటి 1వ టౌను పోలీసు ఇన్స్పెక్టరు శ్రీ ఆర్. నాగయ్య సబ్‌ఇన్స్పెక్టరు శ్రీ పి. పి. టి. వాదరి సహాయంతో పరిశోధించారు.

ప్రాసిక్యూషన్‌ను అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ బి. వెంకటప్పయ్య నిర్వహించారు

అస్సాం సరిహద్దు గ్రామంపై పాక్ సేనల దాడి

శరణార్థులు సహా 21 మంది మృతి

అగర్తలా, ఆగస్టు 17 : పాక్ సైనికులు, రజాకారులు భారత భూభాగంలోకి చొచ్చుకొనివచ్చి ఇక్కడకు: ఎనిమిది కిలోమీటర్ల దూరములోగల జలాల్‌పూర్ అనే గ్రామంపై దాడిచేసి కాల్పులు జరుపగా బంగ్లా శరణార్థులు సహా మొత్తం 21 మంది మరణించారు. ఈ సంఘటన ఈ నెల 14వ తేదీన జరిగింది.

పాక్ సైనికులు జలాల్‌పూర్ గ్రామములోకి ప్రవేశించగానే ప్రజలపై పెద్ద ఎత్తున కాల్పులు జరిపారని అధికారపూర్వకంగా నిన్న సమాచారం చేరింది. ఈ గ్రామంలో 1100 మంది బంగ్లా శరణార్థులు ఉన్నారు.

పాక్ దుండగులు సరిహద్దులు దాటి తిరిగి పాక్ భూభాగములోకి వెళ్లే లోపుగా ఈ గ్రామంలో గంటసేపు భీభత్సకాండ జరిపారు. వీరు పశువులను అడపిల్లలనుకూడా అపహరించుకుపోయారు, కొంతమేరకు తరువాత లభించి ఈ గ్రామానికి పంపివేశారు.

ఈ సంఘటన జరిగినట్లు తెలియగానే ఆ ప్రాంతపు గ్రామాలలో ప్రజలు ఇళ్లు వాకిళ్లు విడిచి ఇతర ప్రాంతాలకు వెళ్లిపోయారు.

జలాల్‌పూర్ గ్రామంపై పాక్ సైనికులు మొన్న ఉదయంకూడా కాల్పులు జరిపి నట్లు షిల్లాంగ్ నుంచి వార్త విడుదలయింది. భారతీయ ధ్రువతారలవారు ఎదురు కాల్పులు జరిపారు.

మేఘాలయ రాష్ట్రంలోని గారో కొండ జిల్లాలో భారతీయ స్థావరాలపై మొన్న పాక్ దళాలు కాల్పులు జరిపాయి. మన భద్రతా దళాలు ఎదురు కాల్పులు జరిపారు.

భర్తకు విషం పెట్టి ఛంపిన స్త్రీ

హైదరాబాద్, ఆగస్టు 17 : చిల్లూరు మండల ఎనుతం గ్రామంలో ఒక స్త్రీ భర్తకు విషం పెట్టి చంపిన సమాచారం అక్కడి పోలీసు కేంద్ర కార్యాలయానికి అందింది.

శ్రీ గోవిందప్ప అనబడే వ్యక్తికి ఆయన భార్య శ్రీమతి రాజమ్మ విషం కలిపిన భోజనం పెట్టగా శ్రీ గోవిందప్ప ఫోడుకం అయ్యాక వంతులు చేసుకొని చనిపోయాడని, పోలీసులు ఈ విషయాన్ని దర్యాప్తు చేస్తున్నారని ఆ సమాచారంలో పేర్కొన్నారు.

జూనియర్ కాలేజీల ప్రయోజనం పెంపునకు పథకం రూపకల్పన

రు. 61 కోట్ల విద్యాపద్దులను శాసనసభ ప్రవేశపెడుతూ మంత్రి పి. వి. నరసింహారావు వెల్లడి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 17 : మన పరిస్థితులు, అవసరాలు, వేధాసంపత్తిని దృష్టిలో ఉంచుకుని, జూనియర్ కళాశాలలు లభికోవడానికి ప్రయత్నిస్తూ ఉండేలా చూసేందుకుగాను పోర్టు సంస్థ సహకారంతో ఒక పద్ధతి రూపొందించబడుతున్నదని, రాష్ట్ర విద్యా మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు నిన్న శాసన సభలో ప్రకటించారు.

జూనియర్ కళాశాల స్థాయిలో వైవిధ్యభరిత అవకాశాల పరిశీలనకు ఇంటర్ మీడియట్ విద్యాబోర్డు ఒక సంఘాన్ని ఏర్పాటు చేసినదని ఆయన తెలిపారు.

01,33,19,400 రూపాయల మేరకు విద్యారంగ పద్దులను ఆయన నిన్న శాసన సభలో ప్రతిపాదించారు.

డిగ్రీ స్థాయిలో తెలుగును బోధనా భాషగా ప్రవేశపెట్టడంపై ఆయన ముఖ్యమైన నివేదిక విడుదల చేశారు. హైస్కూల్ గ్రంథాలయాలకు తెలుగు అకాడమీ కృషిచేస్తుందని తెలిపారు.

ప్రాంతీయ భాషలలో విద్యార్థన చేసే వారికి ఇతోధిక ఉద్యోగావకాశాలు అభివృద్ధి జరుగుతుందని ఆయన అన్నారు. ప్రభుత్వం పరిశీలిస్తున్నదని, ఆయన తెలిపారు.

కేవీ సంస్థలో సంప్రదించి తిరుపతిలో పర్యటనగా ఉండే ఆపోర్టు తయారు చేసే స్కెచ్చును ప్రారంభించాలని ప్రభుత్వం ఉద్దేశిస్తున్నదనీ, దీనికు రెండు లక్షలమంది పిల్లలకు ప్రయోజనం కలుగుతుందని మంత్రి చెప్పారు.

శ్రీ నరసింహారావు ఇంకా ఇలా తెలియజేశారు : 1971- 72 వార్షిక ప్రణాళికలో సాంకేతిక విద్యకుగాను 39.20 లక్షల రూపాయలు పెట్టుబడి నిర్ణయించబడింది. దీనిలో 31.06 లక్షల రూపాయలు వాలుగల ప్రణాళికలో ప్రారంభించిన పథకాలను పూర్తిచేయడానికి, మిగతా మొత్తం 1971-72లో అమలు చేయ తలపెట్టిన పథకాల ఖర్చుకు కేటాయించడం జరిగింది.

కొత్త ప్రణాళికలో కేటాయింపు జరిగిన ముఖ్యమైన కొత్త పథకాలు ఈ దిగువన ఇవ్వబడ్డాయి. : డిప్లమా, డిప్లొమా స్థాయిలో ప్రమాణాల పెరుగుదల పథకాలు, వాణిజ్య శాస్త్ర (కామర్స్) బోధనకు ఒక కేంద్ర సంస్థ, పార్ట్ టైమ్ డిగ్రీ, డిప్లొమా కోర్సులు, 1966 ఫూల్- సర్టిఫికెట్ ఒప్పందం క్రింద హైదరాబాద్‌లోని ప్రభుత్వ పాలిటెక్నిక్‌లో ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్, సివిల్ ఇంజనీరింగ్, ఆటోమొబైల్ ఇంజనీరింగ్, ప్రింటింగ్ మొదలైన కోర్సులు, మద్రాసులోని ఉపాధ్యాయ శిక్షణా సంస్థ సహకారంతో రాష్ట్రంలో కనీసం ప్రతిపాదించిన ఒక విద్య ప్రణాళికాభివృద్ధి పథకం విద్యాలు, (ప్రొఫెసర్ ఎబిక్, ప్రొఫెసర్ కోబూరాల్, బి. సర్‌పాల్ మీద ఆధారపడి ఈ పథకాలు ప్రారంభించారు. దీనివల్ల ఖర్చు సంతటినీ అమెరికాలోని జాతీయ సైన్స్ ఫౌండేషన్ భరిస్తుంది). హైదరాబాద్‌లోని కమలానెహ్రూ మహిళా పాలిటెక్నిక్‌లో దుస్తుల తయారీకోర్సు. అటితరువాత కొన్ని జూనియర్ కళాశాలలకు ఈ కార్యక్రమం కూడా కేటాయింపు జరిగింది. డిగ్రీస్థాయిలో పార్ట్ టైమ్ కోర్సులు 110 నుండి, డిప్లొమా స్థాయిలో పార్ట్ టైమ్, ఫుల్ టైమ్ కోర్సులు 230 సీట్లు.

అనంతపురం, కాకినాడలోని ఇంజనీరింగ్ కళాశాలల్లో 1971-72 సంవత్సరం నుంచి ముప్పయిమంది విద్యార్థులతో పార్ట్ గ్రాడ్యుయేట్ ఇంజనీరింగ్ కోర్సులు ప్రారంభించడానికి కేంద్రప్రభుత్వం అనుమతించింది. ఈ కోర్సులు 1971-72లో ప్రారంభమవుతాయి.

సామాన్య ప్రజలకు లాభించే మార్పులు

కేంద్రమంత్రి శ్రీ మోహన్ కుమారమంగళం చర్చ

కైరో, ఆగస్టు 17 : పార్లమెంటు వచ్చే సమావేశంలో సామాన్య ప్రజలకు లాభించజేసే ముఖ్యమైన మార్పులు ప్రవేశపెట్టబడగలవని కేంద్ర ఉక్కు శాఖా మంత్రి శ్రీ మోహన్‌కుమారమంగళం ఇక్కడ చెప్పారు.

రాజ్యాంగం సవరణ చట్టం వల్ల పార్లమెంటుకు రాజ్యాంగాన్ని సవరించే అధికారం లభించిందనీ, ప్రజలకు వాగ్దానం చేసిన ప్రత్యామ్నాయ సోషలిజం సిద్ధాంతానికు అవసరమైన రాజ్యాంగ సవరణలు ఇక జరుగగలవని ఉన్నవనికూడా ఆయన అన్నారు.

బంగ్లాదేశ్ శరణార్థుల వల్ల వచ్చే రెండు మూడు సంవత్సరాలు దేశానికి గడ్డు రోజులని, అయినప్పటికీ వచ్చే అరు నెలలోను పశ్చిమబెంగాలులో దురంతాలవల్ల మూతపడిన మిల్లులు తెరిపించే ప్రయత్నాలు జరుగగలవన్నారు.

—:o:—

ఆకాలీదల్ రెండవ తరగతి బృందం

చండీగఢ్, ఆగస్టు 17: ఢిల్లీగురుద్వారాలను కేంద్ర ప్రభుత్వం అక్రమాయిషి నుండి తప్పించడం కోసం మరొక అకాలీదల్ సత్యాగ్రహబృందం 21 మందితో మాజీ రెవెన్యూమంత్రి శ్రీఆత్మాసింగ్ నాయకత్వాన పట్నా నుండి బయలుదేరింది. సంత్ హరిసింగ్ నాయకత్వాన వచ్చిన తొలిజట్టును షిల్లో ఆపేస్తు చేశారు.

అఖిలభారత జూనియర్ కాలేజీల ప్రయోజనం పెంపునకు పథకం రూపకల్పన

రు. 61 కోట్ల విద్యాపద్దులను శాసనసభ ప్రవేశపెడుతూ మంత్రి పి. వి. నరసింహారావు వెల్లడి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 17 : మన పరిస్థితులు, అవసరాలు, వేధాసంపత్తిని దృష్టిలో ఉంచుకుని, జూనియర్ కళాశాలలు లభికోవడానికి ప్రయత్నిస్తూ ఉండేలా చూసేందుకుగాను పోర్టు సంస్థ సహకారంతో ఒక పద్ధతి రూపొందించబడుతున్నదని, రాష్ట్ర విద్యా మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు నిన్న శాసన సభలో ప్రకటించారు.

జూనియర్ కళాశాల స్థాయిలో వైవిధ్యభరిత అవకాశాల పరిశీలనకు ఇంటర్ మీడియట్ విద్యాబోర్డు ఒక సంఘాన్ని ఏర్పాటు చేసినదని ఆయన తెలిపారు.

01,33,19,400 రూపాయల మేరకు విద్యారంగ పద్దులను ఆయన నిన్న శాసన సభలో ప్రతిపాదించారు.

డిగ్రీ స్థాయిలో తెలుగును బోధనా భాషగా ప్రవేశపెట్టడంపై ఆయన ముఖ్యమైన నివేదిక విడుదల చేశారు. హైస్కూల్ గ్రంథాలయాలకు తెలుగు అకాడమీ కృషిచేస్తుందని తెలిపారు.

ప్రాంతీయ భాషలలో విద్యార్థన చేసే వారికి ఇతోధిక ఉద్యోగావకాశాలు అభివృద్ధి జరుగుతుందని ఆయన అన్నారు. ప్రభుత్వం పరిశీలిస్తున్నదని, ఆయన తెలిపారు.

కేవీ సంస్థలో సంప్రదించి తిరుపతిలో పర్యటనగా ఉండే ఆపోర్టు తయారు చేసే స్కెచ్చును ప్రారంభించాలని ప్రభుత్వం ఉద్దేశిస్తున్నదనీ, దీనివల్ల రెండు లక్షలమంది పిల్లలకు ప్రయోజనం కలుగుతుందని మంత్రి చెప్పారు.

శ్రీ నరసింహారావు ఇంకా ఇలా తెలియజేశారు : 1971- 72 వార్షిక ప్రణాళికలో సాంకేతిక విద్యకుగాను 39.20 లక్షల రూపాయలు పెట్టుబడి నిర్ణయించబడింది. దీనిలో 31.06 లక్షల రూపాయలు వాలుగల ప్రణాళికలో ప్రారంభించిన పథకాలను పూర్తిచేయడానికి, మిగతా మొత్తం 1971-72లో అమలు చేయ తలపెట్టిన పథకాల ఖర్చుకు కేటాయించడం జరిగింది.

